




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 27 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 5 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## నేడు ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి

ఎంపీ టికెట్ల తుది జాబితా ఖరారు



● 2లో

# తీహార్ జైలుకు కవిత

**9 వరకు జ్యుడీషియల్ రిమాండ్**
**లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు తీర్పు**
**మధ్యంతర బెయిల్‌పై 1న విచారణ**
**కుమారుడికి పరీక్షలు ఉన్నందున**
**తక్షణ మధ్యంతర బెయిల్ ఇవ్వాలన్న కవిత**
**సాక్షులను ప్రభావితం చేస్తారన్న ఈడీ**
**కడిగిన ముత్యంలా బయటికొస్తా: కవిత**

**న్యూఢిల్లీ, మార్చి 26 (అక్షరం న్యూస్):** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఆమెకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. తన కుమారుడికి పరీక్షలు ఉన్నాయని, అతణ్ని సంరక్షించాల్సిన బాధ్యత తనపై

➤ మిగతా 2లో..





## హైదరాబాద్‌లో ఈడీ సోదాలు

ఫెమా నిబంధనలు ఉల్లంఘించి వేల కోట్లు దేశం దాటించిన కేసులో...
ఢిల్లీ, ముంబై, కురుక్షేత్ర, కోల్‌కతాల్లోనూ...
వాషింగ్ మెషిన్‌లో దాచిన రూ. 2.54 కోట్ల నగదు స్వాధీనం
కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలూ

**హైదరాబాద్, మార్చి 26 (అక్షరం న్యూస్):** అనుమానాస్పద లావాదేవీలతో వేల కోట్ల రూపాయలు దేశం దాటించిన కేసులో డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్(ఈడీ) అధికారులు హైదరాబాద్‌లో సోదాలు నిర్వహించారు. హైదరాబాద్‌తోపాటు దేశంలోని ఐదు ప్రధాన నగరాల్లో ఈడీ ప్రత్యేక బృందాలు మంగళవారం ఏకకాలంలో సోదాలు నిర్వహించాయి. సింగపూర్‌లోని గెలాక్సీ షిప్పింగ్, లాజిస్టిక్స్ లిమిటెడ్‌తోపాటు మరికొన్ని కంపెనీలకు భారత్‌లోని కాప్రికార్నియన్ షిప్పింగ్స్ ఇతర కంపెనీల నుంచి ఫెమా నిబంధనలు ఉల్లంఘించి రూ. 1,800 కోట్లు తరలించిన కేసులో ఈడీ విచారణ చేపట్టింది. కేసు దర్యాప్తులో భాగంగా ఈడీ ప్రత్యేక బృందాలు ఢిల్లీ, హైదరాబాద్, ముంబై, కురుక్షేత్ర, కోల్‌కతాలో మంగళవారం సోదాలు నిర్వహించాయి. ఈ సోదాల్లో రూ. 2.54 కోట్ల నగదు, కీలక పత్రాలు, డిజిటల్ పరికరాల్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాషింగ్ మెషిన్‌లో దాచిన రూ. 2.54 కోట్ల నగదును ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

➤ మిగతా 2లో..



## సింగరేణిలో బీఆర్ఎస్‌కు షాక్!

పార్టీతో 21ఏళ్ల అనుబంధాన్ని తెంచుకున్న టీబీజీకేఎస్..
ఇకపై స్వతంత్ర సంఘంగా వ్యవహరించాలని నిర్ణయం
ఏప్రిల్‌లో నూతన కమిటీల ఏర్పాటు
లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు నష్టం?

**వరంగల్, మార్చి 26 (అక్షరం న్యూస్):** కోల్‌బెల్ట్‌లో గులాబీ పార్టీకి భారీ షాక్ తగిలింది. 21 ఏళ్లుగా సింగరేణిలో బీఆర్ఎసకు అనుబంధంగా ఉన్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ఇకపై స్వతంత్రంగా వ్యవహరించాలని సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆ పార్టీతో ఉన్న అనుబంధాన్ని తెగదెంపులు చేసుకుంది. ఈ మేరకు ఈ నెల 23వ తేదీన పెద్దపల్లి జిల్లా రామగుండంలో టీబీజీకేఎస్ కీలక నేతలు, ఆ సంఘం ప్రధానకార్యదర్శి రాజిరెడ్డి అధ్యక్షతన సమావేశమయ్యారు. ఇక నుంచి బీఆర్ఎసతో సంబంధం లేకుండా, స్వతంత్ర సంఘంగా ముందుకు వెళ్లాలని తీర్మానించారు. ప్రస్తుతం సింగరేణిలో

➤ మిగతా 2లో..




**పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీజేపీలోకి**

## రేవంత్ జంప్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



● 2లో

# ట్యాపింగ్ మంటలు

**ఫోన్లపై నిఘా వ్యవహారం మీద తీవ్ర ఆగ్రహం'**
**మా పార్టీ నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు**
**కేసీఆర్‌దే బాధ్యత.. రాష్ట్ర బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి ధ్వజం**
**దీనిపై న్యాయవిచారణ జరిపించాల్సిందేనని డిమాండ్**
**దుబ్బాక ఉప ఎన్నిక సమయంలో నా ఫోన్లు విన్నారు**
**హరీశ్‌రావు, వెంకట్రామిరెడ్డినీ ముద్దాయిలుగా చేర్చాలి**
**మునుగోడులో కోమటిరెడ్డి ఓటమికీ ట్యాపింగే కారణం**
**ఈ నెల 19న.. విమానంలో హరీశ్, రేవంత్ చర్చలు**
**అందుకే చర్యలపై సర్కారు వెనకడుగు: రఘునందన్**
**నా ఫోనూ ట్యాప్ చేశారు.. కఠిన చర్యలు తీసుకోండి**
**డీజీపీకి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం ఫిర్యాదు'**

**హైదరాబాద్, మార్చి 26 (అక్షరం న్యూస్):** రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్రస్థాయిలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసులో రోజుకొక కొత్త పేరు వెలుగులోకి వస్తుండడంతో బీజేపీ నేతలు గత ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. ఈ వ్యవహారానికి నాటి ముఖ్యమంత్రిదే బాధ్యత అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. కొందరు మంత్రులు, ఉన్నతాధికారులు, రిటైర్డ్ అధికారులతో అప్పటి సీఎం ఈ వ్యవహారాన్ని

➤ మిగతా 2లో..



## హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్ ప్రమాణం



● 2లో

## ఐపీఎల్ మ్యాచ్‌కు సర్వం సిద్ధం




● 2లో

## బీజేపీ మాయ నుంచి బయటపడితేనే బతుకు

మేం అధికారంలోకి వచ్చాక 30లక్షల ఉద్యోగాల భర్తీ

న్యూఢిల్లీ, మార్చి 26: ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాల కల్పన పేరుతో అధికారంలో ఉన్న బీజేపీ దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. బీజేపీ మాయ నుంచి బయటపడితేనే దేశ యువత

➤ మిగతా 2లో..



బెయిల్ ఇవ్వండి

# తీహార్ జైలుకు కవిత

ఉన్నందున బెయిల్ ఇవ్వాలంటూ కవిత చేసిన అభ్యర్థనను కోర్టు తోసిపుచ్చింది. తిరిగి ఏప్రిల్ 9న కోర్టులో హాజరు పరచాలని పోలీసులను ఆదేశించింది. అయితే కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌పైఏప్రిల్ 1న విచారణ జరుపుతామని పేర్కొంది. దీంతో పోలీసులు ఆమెను తిహాడ్ జైలుకు తరలించారు. కవిత ఈడీ కస్టడీ ముగియడంతో మంగళవారం ఉదయం 11.40 గంటలకు ఆమెను రౌస్ అవెన్యూ కోర్టుకు తీసుకొచ్చారు. కేసుపై సీబీఐ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా విచారణ చేపట్టారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తరఫున న్యాయవాది జోహెబ్ హుస్సేన్, కవిత తరఫున సీనియర్ న్యాయవాది విక్రమ్ చౌదరి ఇద్దరూ ఆన్‌లైన్‌లోనే వాదనలు వినిపించారు. తొలుత జోహెబ్ హుస్సేన్ వాదనలు వినిపిస్తూ.. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కవితది కీలకపాత్ర అని ఆరోపించారు. కేసు దర్యాప్తులోనే ఉందని, మరికొంత మందిని ప్రశ్నించాల్సి ఉందని తెలిపారు. కవిత సమాజంలో ఎంతో పలుకుబడి ఉన్న వ్యక్తి అని, రాజకీయంగా, ఆర్థికంగా ఆమె సమాజాన్ని ప్రభావితం చేయగలరని పేర్కొన్నారు. ఆమె బయట ఉంటే సాక్షులను బెదిరించే అవకాశం ఉందన్నారు. కేసులో కవిత పాత్రపై మరింత లోతైన దర్యాప్తు చేస్తున్నామని, మరికొన్ని విషయాలు వెలుగులోకి రావాల్సి ఉందని అన్నారు. ఆర్థిక నేరాల దర్యాప్తు కఠినమైనదని, మొదటి నుంచీ కవిత ఎంతో ప్రణాళికతో నేరానికి పాల్పడ్డారని న్యాయమూర్తి దృష్టికి తీసుకొచ్చారు. పైగా గతంలోనే కొన్ని సాక్ష్యాలను ఆమె ధ్వంసం చేశారని, ఇప్పుడు విడుదల చేస్తే మిగిలిన సాక్ష్యాలను కూడా మాయం చేసే అవకాశం ఉందని చెప్పారు. ఆమెకు 15 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించాలని కోరారు.

కవిత తరఫున న్యాయవాది విక్రమ చౌదరి వాదనలు వినిపిస్తూ.. కవిత చిన్న కుమారుడికి 11వ తరగతి పరీక్షలు ఉన్నాయని, ఈ సమయంలో ఆమె తన కుమారుడితో ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. కవిత జైలులో ఉంటే ఆ ప్రభావం ఆమె కుమారుడి భవిష్యత్తుపై పడే అవకాశం ఉందని న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. అందుకే ఆమెకు ఏప్రిల్ 16 వరకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో సాధారణ బెయిల్ పిటిషన్ విచారణకు కూడా అవకాశం ఇవ్వాలని కోరారు. మధ్యంతర బెయిల్‌తోపాటే ఈ నెల 30న బెయిల్ పిటిషన్‌పై వాదనలకు అవకాశం ఇవ్వాలని విన్నవించారు. ఇరువురి వాదనలు విన్న న్యాయమూర్తి.. మధ్యాహ్నం 2 గంటలకు తీర్పును రిజర్వ్ చేశారు. సుమారు గంటన్నర తర్వాత తీర్పును వెలువరిస్తూ.. కవితకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తున్నట్లు ప్రకటించారు. ఏప్రిల్ 9న ఉదయం 11 గంటలకు ఆమెను కోర్టులో హాజరు పరచాలని ఆదేశించారు. మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై ఏప్రిల్ 1న వాదనలు వింటామన్నారు. అయితే ఏప్రిల్ 9న ఉగాది కావడంతో ఆరోజు కూడా కేసు విచారణ మరోసారి వాయిదా పడే అవకాశం ఉంది. దాంతో మరో 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించే అవకాశం ఉందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

కుటుంబ సభ్యులతో గంటసేపు..

కవిత కేసులో తీర్పును న్యాయమూర్తి రిజర్వ్ చేయగానే ఆమె తరఫున న్యాయవాది కుటుంబ సభ్యులతో మాట్లాడటానికి అనుమతి కోరారు. దీంతో.. ఎవరెవరు కలుస్తారు? వాళ్లిప్పుడు అందుబాటులో ఉన్నారా? అని న్యాయమూర్తి అడిగారు. అందరూ అందుబాటులోనే ఉన్నారని చెప్పగా.. కోర్టు హాల్లోనే కలవాలని, దీనికోసం పిటిషన్ ఫైల్ చేయాలని సూచించారు. ఆ నిబంధనల మేరకే పిటిషన్ దాఖలు చేసిన తర్వాత.. కుటుంబ సభ్యులు, ఆత్మీయులు కవితను కలిశారు. పిటిషన్‌లో పేర్కొన్న పేర్ల ప్రకారం ఒకరి తర్వాత ఒకరిని లోపలికి అనుమతించారు. కవిత భర్త అనిల్, తోటికోడలు ననిత, రాజశేఖర్‌తోపాటు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్, వ్యక్తిగత సహాయకుడు శరత్ తదితరులు కవితను కలిసిన వారిలో ఉన్నారు.

కడిగిన ముత్యంలా బయటికి వస్తా:కవిత

కోర్టు హాల్లోకి వెళ్లే సమయంలో కవిత మీడియాతో మాట్లాడారు. "ఇదో రాజకీయ కుట్ర. ఎన్నికల్లో లబ్ధి కోసం జరిగే కుట్ర. ఇది మనీలాండరింగ్ కేసు కాదు.. పొలిటికల్ లాండరింగ్ కేసు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఒక నిందితుడు బీజేపీలో చేరాడు. మరో నిందితుడికి బీజేపీ కూటమి టికెట్ ఇస్తోంది. మూడో నిందితుడు ఎన్నికల బాండ్ల రూపంలో బీజేపీకి రూ.50 కోట్లు ఇచ్చాడు. ఇది ముమ్మాటికీ కేసుల పేరుతో లొంగదీసుకునేందుకు జరిగే కుట్ర. తాత్కాలికంగా నన్ను జైలులో పెట్టొచ్చు. కానీ, నా ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీయలేరు. కడిగిన ముత్యంలా బయటికి వస్తా" అని కవిత అన్నారు. కోర్టు లోపలికి వెళ్లేటప్పుడు, తిరిగి బయటికి వచ్చేటప్పుడు 'జై తెలంగాణ.. జై జై తెలంగాణ..' అంటూ నినాదాలు చేశారు.

కేంద్రం తీరు విచారకరం: వద్దిరాజు

ఎమ్మెల్సీ కవితపై ఈడీ తప్పుడు కేసు బనాయించిందని బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. కవితకు సంబంధం లేనప్పటికీ రాజకీయ దురుద్దేశంతో కేసు పెట్టి జైలుకు పంపారని ఆరోపించారు. ఇది విచారకరం.. దురదృష్టకరమని అన్నారు. రౌస్ అవెన్యూ కోర్టు ముందు రవిచంద్ర మీడియాతో మాట్లాడారు. ఉద్యమాలు, నిర్బంధాలు, కోర్టులు.. ఇవన్నీ కేసీఆర్ కుటుంబానికి కొత్తేమీ కాదన్నారు. బీఆర్ఎస్ 20 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొందని చెప్పారు. లోకసభ ఎన్నికల్లో లబ్ధి పొందాలని బీజేపీ కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు.

# ట్యాపింగ్ మంటలు

దుర్మార్గంగా నడిపించారంటూ.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని రకాల మాఫియాలూ రాజ్యమేలాయని దుయ్యబట్టారు. ట్యాపింగ్ వ్యవహారంతో అవినీతి అంశం కూడా ముడిపడి ఉందని.. దీనిపై న్యాయవిచారణ జరిపితేనే నాటి సీఎం, డీజీపీ, ఉన్నతాధికారుల జోక్యం ఎంతనే విషయం బయటపడుతుందని వ్యాఖ్యానించారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. బీఆర్ఎస్ హయాంలో తమ పార్టీ నాయకుల ఫోన్లను, ఆఫీస్ సిబ్బంది ఫోన్లనూ ట్యాప్ చేసినట్లు ఆధారాలు లభిస్తున్నాయని మండిపడ్డారు.

వ్యక్తులను బ్లాక్‌మెయిల్ చేసి కోట్లాది రూపాయలు వసూలు చేయడం కోసం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడడం దుర్మార్గమన్నారు. ఇక.. ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటి ముద్దాయిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను చేర్చాలని బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి ఎం.రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. గతంలో దుబ్బాక ఉప ఎన్నిక సందర్భంగా తన ఫోన్‌ను కూడా ట్యాప్‌చేసి తన ప్రచార తీరుతెన్నులను తెలుసుకొని ఇబ్బందులకు గురిచేశారని ఆయన ధ్వజమెత్తారు. దానికి సంబంధించి రెండో ముద్దాయిగా మాజీ మంత్రి హరీశ్‌రావును, మూడో ముద్దాయిగా అప్పటి కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని చేర్చాలని డిమాండ్ చేశారు. వీరితోపాటు అప్పటి డీజీపీని కూడా ముద్దాయిగా చేర్చాలన్నారు. మంగళవారం సంగారెడ్డి సమీపంలోని కందిలో బీజేపీ జిల్లా కార్యాలయంలో రఘునందన్‌రావు విలేకరులతో మాట్లాడుతూ.. మునుగోడు ఉప ఎన్నికలోనూ బీజేపీ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి ఓటమికి ఫోన్ ట్యాపింగే కారణమన్నారు. బీజేపీ నేత బీఎల్ సంతోష్ ఫోన్‌ను కూడా ట్యాపింగ్ చేసి కేసుల్లో ఇరికించారని ఆరోపించారు. ఇందులో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాత్ర కూడా ఉన్నట్టు వార్తలు వస్తున్నాయని, ఆయనను కూడా అరెస్ట్ చేసి విచారించాలని కోరారు. "ఐన్యూస్ చానల్ ఎవరిది? ఆయనను ఎందుకు అరెస్ట్ చేయట్లేదు? చానల్‌ను ఎందుకు సీజ్ చేయట్లేదు?" అని రఘునందన్ ప్రశ్నించారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టు తరువాత హరీశ్‌రావు ఢిల్లీకి వెళ్లిన సందర్భంలో.. ఈ నెల 19న విమానంలో హరీశ్‌రావు, సీఎం రేవంత్‌రెడ్డి మధ్య రెండు గంటలపాటు చర్చలు జరిగాయని రఘునందన్‌రావు అన్నారు. ఆ చర్చల నేపథ్యంలోనే.. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, హరీశ్‌రావుపై చర్యలు తీసుకోవడానికి వెనకాడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు పాస్‌పోర్టులను వెంటనే సీజ్ చేయాలని.. హరీశ్‌ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసుపై వెంటనే క్యాబినెట్ తీర్మానం చేసి సీబీఐకి అప్పగించాలన్నారు. హైకోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించి విచారణ చేయాల్సిందిగా ప్రధాన న్యాయమూర్తికి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

కఠినచర్యలు తీసుకోవాలి..

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తాను కూడా బాధితుడినేనని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. తనతోపాటు తన కుటుంబసభ్యులు, సన్నిహితుల ఫోన్లనూ ట్యాప్ చేశారని ఆయన ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ బాధితులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నారని.. మహబూబ్‌నగర్ జిల్లాలోనే వందల మంది బాధితులు ఉన్నారని ఆందోళన వెలిబుచ్చారు. ఫోన్లు ట్యాప్ చేయడమే కాక.. వాటి ద్వారా ఎంతోమంది వ్యక్తిగత అంశాలను సేకరించి, బ్లాక్‌మెయిల్‌కు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసు దర్యాప్తునకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని డీజీపీని కోరారు. ఈ వ్యవహారంలో గత ప్రభుత్వ ముఖ్యమంత్రి, మంత్రులతోపాటు.. బాధ్యులందరిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు యెన్నం శ్రీనివాసరెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో డీజీపీ రవిగుప్తాను ఆయన కార్యాలయంలో కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం యెన్నం మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ముందు తన ఫోన్ ట్యాప్ చేశారని.. అందుకు సంబంధించిన పూర్తి ఆధారాల్ని డీజీపీకి అందించానని చెప్పారు. బాధితులంతా ముందుకువచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సీపీఐ పక్ష నేత కూనంనేని సాంబశివరావు కూడా.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా. అధికారాన్ని అడ్డం పెట్టుకుని, ఫోన్ ట్యాపింగ్ చేయించడం ద్వారా కల్వకుంట్ల కుటుంబం అతిపెద్ద నేరానికి పాల్పడిందని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని లేకుండా చేయాలని, ప్రతిపక్షాల గొంతు నొక్కాలనే కేటార్ తన సామాజిక వర్గానికి చెందిన అధికారులను నియమించుకుని.. చేయని పాపం లేదని విమర్శించారు. అధికార దాహంతో ప్రజావ్యతిరేక చర్యలకు పాల్పడిన కల్వకుంట్ల కుటుంబంపై ప్రజలు తిరగబడి.. ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించి బుద్ధి చెప్పినా కేటీఆర్‌కు అహంకారం తగ్గలేదని దుయ్యబట్టారు. తన చెల్లి కవితలాగానే కేటీఆర్ కూడా జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని దయాకర్ వ్యాఖ్యానించారు.

# సింగరేణిలో బీఆర్ఎస్‌కు షాక్!

హిందూస్థాన్ మజ్దూర్ సంఘ్ (హెచ్ఎంఎస) స్వతంత్రంగా వ్యవహరిస్తుందని, ఆ సంస్థలాగే టీబీజీకేఎసను కూడా రాజకీయ నీడ పడకుండా కార్మిక సమస్యల కోసం పోరాడే సంఘంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. టీబీజీకేఎసకు ఇన్నాళ్లూ గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. ఢిల్లీ మద్యం విధానం కేసులో జైలుకు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ పరిణామం నేపథ్యంలో, వచ్చే నెలలో ఏ రాజకీయ పార్టీ నేతలతో సంబంధం లేకుండా నూతన కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీకీ మద్దతు ఇవ్వకూడదని తీర్మానించారు. అయితే పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొప్పుల ఈశ్వర్‌కు మాత్రం మద్దతు ఇవ్వాలని కొందరు కార్మికులు చేసిన సూచనకు సమావేశంలో సానుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. కొప్పుల ఈశ్వర్ సింగరేణి కార్మికుడిగా ప్రస్థానం ప్రారంభించి టీబీజీకేఎస్ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన దృష్ట్యా ఆయనకు మాత్రం రాజకీయాలకతీతంగా మద్దతు ఇవ్వాలని నిర్ణయించారు. ఇప్పటి వరకూ టీబీజీకేఎస్ ప్రధానకార్యదర్శిగా ఉన్న రాజిరెడ్డి చైర్మన్‌గా, మరో 11మంది సభ్యులుగా తాత్కాలిక కమిటీని నియమించారు. ఈ కమిటీ నేతృత్వంలో కోల్‌బెల్ట్ అన్ని ఏరియాల్లో వచ్చే నెలలో నూతన కమిటీలు వేయనున్నారు.

బీఆర్ఎసకు భారీ కుదుపే

సింగరేణిలో ప్రధాన కార్మిక సంఘాల్లో ఒకటిగా ఉన్న టీబీజీకేఎస్.. లోక్‌సభ ఎన్నికల వేళ బీఆర్ఎసను వీడటం ఆ పార్టీకి భారీ షాక్‌గానే రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. వరంగల్, పెద్దపల్లి, ఆదిలాబాద్, ఖమ్మం ఎంపీ స్థానాల పరిధిలోని 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఓట్లే కీలకం. ఈ ప్రాంతాల్లో బీఆర్ఎసకు కూడా సింగరేణి కార్మికుల్లోనే బలమైన నేతలు, కార్యకర్తలున్నారు. అటువంటప్పుడు, టీబీజీకేఎస్ దూరం కావటం వల్ల బీఆర్ఎసకు ఎన్నికల్లో భారీగా నష్టం జరిగే అవకాశం ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. 2003 నుంచి ప్రతీ ఎన్నికల్లో బీఆర్ఎసకు మద్దతుగా టీబీజీకేఎస్ నేతలు ప్రచారం చేశారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోగానే, 2023 డిసెంబరులో జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్ పోటీ చేయకుండా బీఆర్ఎస్ అధిష్ఠానం అడ్డుపడటాన్ని సంఘం శ్రేణులు జీర్ణించుకోలేకపోయాయి. బీఆర్ఎస్ నుంచి విడిపోవటానికి ఇదొక ప్రధాన కారణమని సమాచారం.

ఇక నుంచి స్వతంత్రంగా వ్యవహరిస్తాం

'సింగరేణిలో ఇక నుంచి స్వతంత్రంగా వ్యవహరిస్తాం. ఏ పార్టీకి అనుబంధంగా పని చేయం. బీఆర్ఎసతో ఉన్న అనుబంధాన్ని తెంచుకున్నాం. సింగరేణి కార్మికుల సంక్షేమమే ఎజెండాగా కొనసాగుతాం' అని టీబీజీకేఎస్ చైర్మన్ మిరియాల రాజిరెడ్డి స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీకి మద్దతు ఇవ్వటం లేదని, పెద్దపల్లిలో మాత్రం సింగరేణి మాజీ కార్మికుడు, టీబీజీకేఎస్ వ్యవస్థాపక సభ్యుడైనందున కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా పని చేస్తామని చెప్పారు.

21 ఏళ్ల దోస్తానా..

సింగరేణిలో కమ్యూనిస్టు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల ఆధిపత్యం ఉన్న సమయంలో 2003 జనవరి 27న గోదావరిఖనిలో ప్రొఫెసర్ జయశంకర్ చేతుల మీదుగా టీబీజీకేఎస్ ఆవిర్భవించింది. తెలంగాణ సాధనే లక్ష్యంగా ఎన్నో ఉద్యమాలు చేసిన కార్మికులు కోల్‌బెల్ట్ ఏరియాలో బీఆర్ఎస్ బలోపేతంలో కీలక పాత్ర పోషించారు. 2003, 2007లో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్ ఓడిపోయింది. 2012, 2017లో జరిగిన ఎన్నికల్లో గుర్తింపు సంఘంగా టీబీజీకేఎస్ ఎన్నికైంది. కానీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కార్మికుల సమస్యలను పట్టించుకోవటం లేదంటూ టీబీజీకేఎసపై విమర్శలు వచ్చాయి. గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలైన క్రమంలో.. డిసెంబరులో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్ పోటీ చేయకుండా గులాబీ నేతలే అడ్డు పడ్డారు. దీనికి నిరసనగా టీబీజీకేఎస్ కీలక నేతలు రాజిరెడ్డి, వెంకట్రావు, మల్లయ్య తదితరులు మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించినా గులాబీ అధిష్ఠానం పట్టించుకోలేదు. దీంతో గత గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్ నామమాత్రంగా మిగిలిపోయింది. ఇప్పుడు ఏకంగా బీఆర్ఎస్ నుంచే విడిపోయి, స్వతంత్రసంఘంగా ప్రస్థానాన్ని కొనసాగించటానికి నిర్ణయం తీసుకుంది.

### పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీజేపీలోకి

# రేవంత్ జంప్

**హైదరాబాద్, మార్చి 26 (అక్షరం న్యూస్):**

పార్లమెంట్ ఎన్నికల తర్వాత రేవంత్ రెడ్డి తన ముఠాతో బీజేపీలోకి జంప్ అవుతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్ 40 సీట్లు కూడా దాటే పరిస్థితి లేదు. ఇక ఆ తర్వాత వెంటనే జంప్ అయ్యే వ్యక్తి ఈ దేశంలో ఎవరైనా ఉన్నారంటే.. ఇదే రేవంత్ రెడ్డి.. ఇది రాసిపెట్టుకోండి అని కేటీఆర్ సూచించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సికింద్రాబాద్ పార్లమెంట్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

తాను మాట్లాడే ప్రతి మాటకు రేవంత్ రెడ్డి స్పందిస్తాడు. కానీ బీజేపీలోకి పోతవు అని ఆరోపణ చేస్తే ఒక్క మాట అంటలేడు. జీవితాంతం కాంగ్రెస్‌లోనే ఉంటానని ఇప్పటి వరకు రేవంత్ రెడ్డి చెప్పలేదు. రైతుబంధు, కరెంట్ ఇవ్వడానికి చేతకాదు. ఆడపిల్లల పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తామని ఇవ్వడం లేదు. ఇవన్నీ పక్కన పెట్టి ఫోన్ ట్యాపింగ్ అవుతుంది అని లీక్‌లు ఇస్తున్నాడు. ఏమన్న తప్పు జరిగితే విచారణ చేయ్.. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకో.. ఇక్కడ భయపడేటోళ్లు ఎవరూ లేరు. 100 రోజుల్లో ఏ ఒక్క పని చేయలేదు. రైతులు చస్తుంటే, పొలాలు ఎండుతుంటే చర్యలు లేవు. పార్లమెంట్ ఎన్నికలకు పైసలు కావాలని రైస్ మిల్లర్లను, బిల్డర్లతో సహా అందర్నీ బెదిరిస్తున్నారు. ఇదంతా బయటకు రాకుండా ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని లేవనెత్తిండు అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

ఢిల్లీకి రూ. 2500 కోట్లు జమ చేసి కట్టిన మాట వాస్తవం కాదా..?

రేవంత్ రెడ్డి నువ్వే మున్సిపల్ మంత్రివి. మొన్నటి డిసెంబర్ దాకా నేను మున్సిపల్ మంత్రిని. డిపార్ట్‌మెంట్‌లో ఏం జరుగుతుందో నాకు తెలుసు. గత మూడు నెలలుగా హైదరాబాద్‌లో బిల్డింగ్ పర్మిషన్లు ఎందుకు ఇస్తలేవు. పైసలు కడితేనే పర్మిషన్లు వస్తాయని బిల్డర్లను బెదిరిస్తున్న మాట వాస్తవం కాదా..? ఢిల్లీకి రూ. 2500 కోట్లు జమ చేసి కట్టిన మాట వాస్తవం కాదా..? ఇది దోపిడీ సొమ్ము కాదా..? ఇవాళ ఈ తప్పు ఆ తప్పు జరిగిందని, కేసీఆర్‌ను తిట్టుడు తప్ప ఇంకో పని చేయడం లేదు అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

కాంగ్రెసోళ్లు నమ్ముకున్నది పచ్చి అబద్ధాలను..

బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు హైదరాబాద్‌లో పదకొండున్నర లక్షల కుటుంబాలకు 20 వేల లీటర్ల వరకు ఉచితంగా నీళ్లను సరఫరా చేశాం. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొన్న 8 లక్షల కుటుంబాలకు కొత్తగా వేల రూపాయాల బిల్లులు పంపిస్తున్నారు. దాని మీద కొట్లాడాల్సిన బాధ్యత మనపై ఉంది. 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ అన్నారు. కిరాయి ఉన్నోళ్లకు వర్తించదని చెప్పి.. కేవలం ఓనర్లకు మాత్రమే వర్తిస్తున్నారు. ఎన్నికలకు ముందు అన్ని అందరికీ వర్తిస్తాయని చెప్పి.. ఇప్పుడేమో అన్ని కటింగ్‌లు చేస్తున్నారు. ఈ విషయాలన్నీ ప్రజలకు తెలియజేయాలి. కాంగ్రెసోళ్లు నమ్ముకున్నది పచ్చి అబద్ధాల ప్రచారాలను, యూట్యూబ్ చానెళ్లను అడ్డం పెట్టుకుని దిమాక్ ఖరాబ్ చేస్తున్నారు అని కేటీఆర్ మండిపడ్డారు.

# నేడు ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 26 (అక్షరం న్యూస్):**

ఎంపీ టికెట్ల తుది జాబి తా ఖరారు కోసం టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టాక ఢిల్లీ వెళ్లడం బుధవారం నాటి పర్యటనతో కలిపి 12సార్లు కానున్నది. ఇప్పటికే రెండు పర్యాయాలు అభ్యర్థుల జాబితా ప్రకటించిన కాంగ్రెస్, ఇంకా ఎనిమిదిమంది అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉన్నది. ఈ సీట్లకు గట్టిపోటీ ఉండటంతో అభ్యర్థుల ఎంపి క అధిష్ఠానానికి తలనొప్పిగా మారింది. ఖమ్మం, వరంగల్, కరీంనగర్, భువనగిరి, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, హైదరాబాద్ స్థానాలకు అభ్యర్థుల ఎంపిక ఇంకా ఖరారు కాలేదు. ఖమ్మం టికెట్ కోసం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తమ కుటుంబసభ్యులకు టికెట్లు దక్కించుకునేందుకు పోటీపడుతున్నా రు. భువనగిరి టికెట్ కోసం సీఎం రేవంత్‌రెడ్డి తన అనుచరుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కోసం తీవ్రంగా ప్రయత్నిస్తుండగా, మునుగోడు ఎమ్మె ల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన భార్య లక్ష్మి కోసం ప్రయత్నిస్తున్నారు. వీరితోపాటు భువనగిరి నుంచి ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన పైళ్ల శేఖర్‌రెడ్డి పేరు కూడా పరిశీలనలో ఉన్నట్టు సమాచారం. ఇక మిగిలిన ఆరు స్థానాలకు అభ్యర్థుల ఖరారు దాదాపు ఖరారు అయినట్టేనని కాంగ్రెస్ వర్గాలు చెప్తున్నాయి.

# బీజేపీ మాయ నుంచి బయటపడితేనే బతుకు

రాత మారుతుందని అన్నారు. యువత ఉపాధి కల్పనకు ప్రధాని మోదీ వద్ద ఉన్న ప్రణాళిక లేంటని ఆయన ప్రశ్నించారు. యువ న్యాయ్ ద్వారా ఉపాధి విప్లవం చేపట్టాలని కాంగ్రెస్ సంకల్పించిదని, తాము అధికారంలోకి వస్తే 'పెహ్లీ నౌక్రీ పక్కీ' పథకం ద్వారా 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. మరోవైపు అసంఘటిత కార్మికులకు ఉద్దేశించిన అటల్ పెన్షన్ యోజన (ఏపీవై) పథకంపై అధికార బీజేపీ.. కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం రాజుకుంది. ఈ పథకం ప్రచారంలో తప్ప వాస్తవంలో లబ్ధిదారులకు చేరడం లేదని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఆరోపించారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం వల్ల ఇచ్చే పెన్షన్ ఏ మూలకు రాదని, స్కీమ్‌ను సరిగా డిజైన్ చేయలేదని జైరాం విమర్శించారు. దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల స్పందించారు. జైరాం రమేశ్ వాస్తవాలను విస్మరించారని పేర్కొన్నారు. ఏపీవై కింద చందాదారులకు కనీసం 8% ప్రతిఫలం అందేలా ప్రభుత్వ హామీ ఉందని గుర్తు చేశారు. ఇదిలా ఉండగా, విపక్షాలతో కూడిన ఇండియా కూటమి అధికారంలోకి వచ్చిన మరుక్షణమే సీఏఏను చించి చెత్త బుట్టలో పడేస్తామని కేరళలో ఓ కార్యక్రమంలో థరూర్ స్పష్టం చేశారు.

# హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్ ప్రమాణం

**హైదరాబాద్, మార్చి 26 (అక్షరం న్యూస్):**

హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్ మంగళవారం ప్రమా ణ స్వీకారం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించారు. ఇప్పటివర కు మధ్యప్రదేశ్ హైకోర్టులో పనిచేసిన జస్టిస్ సుజయ్‌పాల్‌ను తెలంగాణకు బదిలీ చేస్తూ రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ చదివి వినిపించారు. ఈ కార్యక్రమానికి జస్టిస్ సుజయ్‌పాల్ కుటుంబసభ్యులు,అడ్వకేట్ జనరల్ ఏ సుదర్శన్‌రెడ్డి, బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహారెడ్డి, అదనపు సొలిసిటర్ జనరల్ నరసింహశర్మ, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ గాడి ప్రవీణ్‌కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగేశ్వరరావు హాజరయ్యారు. అనంతరం ప్రధాన న్యాయమూర్తితో కూడిన ద్విసభ్య ధర్మాసనంలో జస్టిస్ సుజయ్‌పాల్ కేసుల విచారణ చేపట్టారు. కాగా, కలకత్తా హైకోర్టు నుంచి బదిలీపై తెలంగాణ హైకోర్టుకు రానున్న జస్టిస్ మౌసమీ భట్టాచార్య ఈ నెల 28న పదవీ ప్రమాణం చేయనున్నారు.

# ఐపీఎల్ మ్యాచ్‌కు సర్వం సిద్ధం

## రాచకొండ సీపీ తరుణ్‌జోషి

ఉప్పల్, మార్చి 26 : ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో బుధవారం నిర్వహించే ఐపీఎల్ మ్యాచ్‌కు సర్వం సిద్ధం చేశారు. స్టేడియంలో ముంబై ఇండియన్స్- సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య బుధవారం సాయంత్రం మ్యాచ్ నేపథ్యంలో పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. ఈ మేరకు చేపట్టిన భద్రతా చర్యలపై రాచకొండ సీపీ తరుణ్‌జోషి, మల్కాజిగిరి డీసీపీ పద్మజ వివరాలు వెల్లడించారు. స్టేడియంలో 2800 మంది సిబ్బందితో భద్రత, 360 సీసీ కెమెరాలతో నిఘాను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా మ్యాచ్ సమయంలో భారీ వాహనాలను నియంత్రించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. మ్యాచ్‌కు మూడు గంటల సమయం ముందు నుంచే స్టేడియంలోకి అనుమతి ఉంటుందని తెలిపారు. భద్రతలో భాగంగా అంబులెన్స్, మెడికల్, ఫైరింజన్లు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రేక్షకులు వాహనాలను నిర్దేశిత ప్రాంతంలో మాత్రమే పార్కింగ్ చేయాలన్నారు. బ్లాక్‌లో టికెట్స్ విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

ట్రాఫిక్ మళ్లింపు.. ఆంక్షలు..

ఉప్పల్‌లో క్రికెట్ మ్యాచ్ సందర్భంగా బుధవారం సాయంత్రం 4 నుంచి రాత్రి 11.30 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయన్నారు. బోడుప్పల్, చెంగిచెర్ల, పీర్జాదిగూడ నుంచి వచ్చే వాహనాలను హెచ్ఎండీఏ భగాయత్ లే అవుట్ ద్వారా నాగోల్ వైపు మళ్లిస్తామని, అదేవిధంగా నాగోల్ నుంచి వచ్చే వాహనాలు మెట్రోస్టేషన్ నుంచి యూ టర్న్ తీసుకొని, భగాయత్ లేఅవుట్ నుంచి వెళ్లాలని తెలిపారు. తార్నాక నుంచి వచ్చే వాహనాలను హబ్సిగూడ చౌరస్తా నుంచి నాచారం వైపు ట్రాఫిక్‌ను మళ్లిస్తామని తెలిపారు. ట్రాఫిక్ ఆంక్షలు దృష్టిలో పెట్టుకొని వాహనదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

ఈ వస్తువులు నిషేధం,సూచనలు

షార్ప్ మెటల్స్, బ్యాగ్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ల్యాప్‌టాప్, వాటర్‌బాటిల్స్, బ్యానర్స్, లైటర్స్, సిగరేట్స్, బైనాక్యులర్స్, హెల్మెట్లు, ఫర్ఫ్యూమ్స్, ఫుడ్ ఐటమ్స్, తదితర వస్తువులు స్టేడియంలోకి అనుమతి లేదు. మ్యాచ్ ముగిసిన తర్వాత పోలీసులు సూచించిన విధంగా ప్రేక్షకులు వెళ్లాలని సీపీ పేర్కొన్నారు. మ్యాచ్ మధ్యలో స్టేడియంలోకి ఎవరూ రావద్దని చెప్పారు. ఉప్పల్ స్టేడియంలో ఏడు మ్యాచ్‌లు జరుగనున్నాయి. 39 వేల మంది సామర్థ్యం కలిగిన స్టేడియంలో ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మెట్రోరైలు సమయాన్ని పొడిగించారు. సీసీ కెమెరాలతో పూర్తిస్థాయి నిఘాను ఏర్పాటు చేశామన్నారు.



# "మోడీని గద్దెదింపే లక్ష్యంతో కార్యకర్తలు పనిచేయాలి"

**బిజెపిని నిలువరించేది కమ్యూనిస్టులే**

**ఖమ్మం, మహబూబాబాద్ స్థానాల్లో బిజెపియేతర అభ్యర్థులదే విజయం**

**సార్వత్రిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంకావాలి**

**ప్రస్తుత పరిస్థితిలో దేశానికీ కమ్యూనిస్టుల అవసరం ఉంది సిపిఐ రాష్ట్ర కార్యదర్శి: ఎమ్మెల్యే కూనంనేని**




**భద్రాద్రి జిల్లా /పాల్వంచ /మార్చి.26/ అక్షరం న్యూస్:**
రాష్ట్రంలో బిజెపి అడుగుపెట్టకుండా నిలువరించే సత్తా కమ్యూనిస్టులకె ఉందని, సిట్టింగ్ స్థానాల్లోనూ బిజెపి అభ్యర్థులు గెలవకుండా ప్రజలను చైతన్యవంతం చేసి అడ్డుకొని తీరుతామని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం పాల్వంచ చంద్ర రాజేశ్వరరావు భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ పదేళ్ల మోడీపాలన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టడంతోనే సాగిందని అన్నారు. కులాలు, మతాలమధ్య చిచ్చుపెడుతూ పబ్బం కదుపుతున్నారని అన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయని, దేశంలో ఉన్నవాడు మరింత ఉన్నవాడుగా మారుతుండగా పేదలు మరింత పేదలుగా, కనీసం రెండు పూటలా తిండి తినలేని దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. మోడీని గద్దెదింపే లక్ష్యంతో కార్యకర్తలు పనిచేయాలని, ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు. మోడీ పాలనలో తెలంగాణకు అడుగడుగునా అన్యాయం జరుగుతోందని, బిజెపి పాలిత రాష్ట్రాలకు దోచిపెడుతూ తెలంగాణ పట్ల వివక్షత ప్రదర్శిస్తున్నాడని విమర్శించారు. రాజ్యాంగ పరమైన పాలన సాగాలి కానీ సొంత ఎజెండాను ప్రజలపై రుద్ది పరిపాలిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. దేశంలో ధరలు నానాటికీ పైపైకి పోతున్నాయని, వాటిని అదుపుచేయడంలో మోడి విఫలమయ్యారన్నారు. ఖమ్మం, మహబూబాబాద్ స్థానాల్లో బిజెపియేతర అభ్యర్థులదేనీ విజయాన్ని, సార్వత్రిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలినీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్. కె. సాబీర్ పాష, కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, సలిగాంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు డీ శేషయ్య, వీశంశెట్టి పూర్ణచంద్రరావు, అడ్డుమల్లి సాయిబాబా, వాసిరెడ్డి మురళి, జీ వీరస్వామి, భూక్యా దసురు, వట్టికొండ మల్లికార్జున్, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, జీ నగేష్, వీ కొండలరావు, కంచర్ల జమలయ్య, లక్ష్మీపతి, కుమారి హనుమంతరావు, రాములు, భూక్యా శ్రీను, మునిగడప వెంకటేశ్వర్లు, ఉ హరీష్ పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం అదనంగా సిబ్బంది కేటాయింపు

**పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ : ప్రియాంక అల**

**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ మార్చి.26/ అక్షరం న్యూస్**
జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు . మంగళవారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశమందిరంలో సంబంధిత అధికారులతో కలిసి ఎన్ఐసి వారు రూపొందించిన సాఫ్ట్ వేర్ వినియోగిస్తూ ఆన్లైన్ లో పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ జిల్లాలో కొత్తగూడెం, ఇల్లందు, పినపాక, భద్రాచలం మరియు అశ్వరావుపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 962 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 9 ఆక్సిలరీ పోలింగ్ స్టేషన్లు ప్రపోజల్ నిమిత్తం రాష్ట్ర ఎన్నికల అధికారి గారికి పంపడం జరిగినది. మొదటి రాండమైజేషన్ ప్రక్రియలో భాగంగా1401 ప్రిసైడింగ్ అధికారులు,1401 సహాయక ప్రిసైడింగ్ అధికారులు, 2827 ఓపిఓలు ను కేటాయించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ డి. వేణుగోపాల్ ,ఎన్నికల సూపరింటెండెంట్ ధారా ప్రసాద్, రంగా ప్రసాద్, ఎన్ఐసి డిఐఓ సుశీల్ కుమార్, డిఎల్ఎంటి పి .సాయి కృష్ణ, ఎన్నికల సిబ్బంది నవీన్ మరియు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నియోజకవర్గ సేవాదళ్ ఇంచార్జిగా కర్నే అశోక్




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మార్చి 26:**
మండలంలోని జాఫర్ గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కర్నె అశోక్ స్టేషన్ ఘనాపూర్ కాంగ్రెస్ నియోజకవర్గ సేవాదళ్ ఇంచార్జ్ గా నియామకమయ్యారు, రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ మంగళవారం హైదరాబాద్లో అశోక్ కు నియామకపు ప్రతిని అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వరంగల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని పేర్కొన్నారు. తన నియామకం కోసం సహకరించిన పీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిర, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలుతెలియజేశారు.

## కంప్యూటర్ ఆపరేటర్ నియామకంలో అవకతవకలు



**నాన్ లోకల్ కంప్యూటర్ ఆపరేటర్..!**
**స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వకుండా నియామకం**

**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 26 (అక్షరం న్యూస్):**
స్థానికులను కాదని మండలంతో సంబంధం లేని వ్యక్తిని ఒక గ్రామ పంచాయతీ తీర్మానం చేసి కంప్యూటర్ ఆపరేటర్ గా నియమించిన విషయం ఆలస్యంగా వెలుగుచూసింది.వివరాల్లోకి వెళితే హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం, కొత్తపల్లి గ్రామ పంచాయతీ క్లస్టర్ పరిధిలో (కొత్తపల్లి, భీమదేవరపల్లి, ముత్తారం,




విశ్వనాథ కాలనీ) గత మూడు సంవత్సరాల క్రితం ఈ పంచాయతీ ఆపరేటర్ ను నియమించడం కొరకు గ్రామపంచాయతీ స్థానిక అర్హత కలిగిన యువత కు ఏ రకంగా సమాచారం ఇవ్వకుండా కనీసం అర్హులు ఉన్నారో.. లేరో.. తెలుసుకోకుండా విషయం బయటకు రాకుండా గ్రామం తోనే కాదు మండలం తో కూడా సంబంధం లేని వ్యక్తిని క్లస్టర్ పంచాయతీ ఆపరేటర్ గా నియామకం చేయడం గ్రామంలో మండలంలో అందరికీ విస్మయం కలిగించింది.అప్పటి పాలకవర్గంలోని వారిని వివరణ కోరగా అప్పుడు ఉన్న ఎంపీడీవో ఇతని నియమిస్తామని తెలపడంతో ప్రభుత్వం వారిని నియమిస్తుందని అనుకుని తీర్మానం చేశామని అంటున్నారు.

**పాలకవర్గం తీర్మానం మేరకు నియామకం**
**ఎన్.వీరేశం, ఎంపీడీవో భీమదేవరపల్లి**
గ్రామపంచాయతీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేసేందుకు ఆ క్లస్టర్ కు సంబంధించిన స్థానికత ఆధారంగా నియమించడం జరుగుతుంది. స్థానికులు ముందుకు రానియెడల పాలకవర్గం సభ్యుల తీర్మానం మేరకు కంప్యూటర్ ఆపరేటర్ నియామకం చేపడతాం. భీమదేవరపల్లి మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న స్థానికేతరుల వివరాలు పరిశీలిస్తాము.




## ఆర్.జి-1 ఏరియాలో లక్ష్య సాధనకు ముందుగానే జీడికే ఓ. సి.5. బొగ్గు ఉత్పత్తి ఉద్యోగులను అభినందించిన జీఎం చింతల శ్రీనివాస్.

**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ మార్చి 26/ అక్షరం న్యూస్**



రామగుండం ఏరియా-1 నందు జిడికే ఓ. సి.5. మొదలైన దగ్గర నుండి ఇప్పటివరకు, 25.3.2024 రోజున అత్యధిక ఉత్పత్తి ఉత్పాదకతా సాధించడం జరిగినది. 30 లక్షల టన్నులకు గాను 34,25,895 అదనముగా సాధించడం జరిగినది.. 116% ఉత్పత్తి శాతంలో 6 రోజుల ముందుగానే చేరుకోవడం జరిగిందన్నారు. రవాణాలో ఇప్పటివరకు రోజుకు 10, లేదా 12 టన్నుల బొగ్గు మాత్రమే రవాణా చేసేది 25.03.2024 రోజున అత్యదికముగా రవాణా 16119 టన్నులు బొగ్గు రవాణా చేయడంలో సఫలికృతం అయి సమిష్టి కృషితో సత్ఫాలితాలు సాధించిన ఓసిపి 5 అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు, మహిళా కార్మికులు సూపర్వైజర్ స్టాఫ్, కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, డీజీఎం రామస్వామి, మనేజర్ అనిల్ గాబలే, గని యాక్టింగ్ మేనేజర్ గంధం రాములు కు జీఎం చింతల శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. ఇదే విధంగా ఉద్యోగులు అందరూ రక్షణతో విధులు నిర్వహిస్తూ ముందుకు సాగాలని జీఎం తెలిపారు.

## ప్రభుత్వం ,ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఉచిత ఇసుక సౌకర్యాన్ని వినియోగించుకోవాలి


**జడ్పీటీసీ గుండం నర్సయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి**



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-26(అక్షరం న్యూస్)**
ప్రభుత్వం ,ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యెల్ల బాల్ రెడ్డి,జడ్పీటీసీ గుండం నర్సయ్య లు అన్నారు.ఇసుక ఉచితం పైమండల కేంద్రంలో పత్రిక సమావేశం ఏర్పటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
ఇసుక ఇతర ప్రాంతాలకు తరలించకుండా తమకు అందుబాటులో ఉంచాలని గ్రామీణ ప్రజల నుంచి విజ్ఞప్తులు రావడంతో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందిఅని. సొంత అవసరాలకు, ఇళ్ల పథకానికి ఇసుకను ఉచితంగా తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించాడం పై హర్షము వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం జిల్లా లోని ఇసుకను అక్రమ రవాణ చేసిందని,నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇసుకను ఉచితం చేసిందని తెలిపారు ఇప్పుడు ముఖ్యమంత్రి ఏలాంటి ఇబ్బందులు జరగకుండా ఇల్లు కట్టుకుని ప్రతి పేదవానికి ఇబ్బందులు లేకుండా ఇసుకను అందించడానికి ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలు తెలియ చేశారు
ప్రభుత్వం ,ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు
ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జలరాజు ఎంపీటీసీ గుండెలి శ్రీనివాస్, వెలుముల రామ్ రెడ్డి ఉచ్చిడి బాల్ రెడ్డి రంజాన్ నరేష్ తలారి నర్సింలు, కొమురయ్య, శీల ప్రశాంత్, కొమురయ్య కొండల్ రెడ్డి కొప్పు రమేష్ సద్ది మధు ఆంజనేయులు, తదితురులు పాల్గొన్నారు

## ప్రజాస్వామ్యం రక్షణ కోసం బీజేపీని ఓడించాలి...

**జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్**



**ఖమ్మం/ వైరా మార్చి 26 (అక్షరంన్యూస్)**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరంకుశ విధానాల మూలంగా దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని ప్రజాస్వామ్యన్ని రక్షించాలంటే బిజెపిని ఓడించాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ రాజ్యాంగ బద్ధంగా స్వచ్ఛందంగా పనిచేసే సంస్థలైన ఈడి, ఐటి, సిబిఐ లను తమ సంస్థలుగా బిజెపి ప్రభుత్వం వాడుకుంటుందని ఆయన విమర్శించారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో చట్ట ఉల్లంఘనలు జరుగుతున్న పట్టించుకోకుండా బిజెపి ఇతర రాష్ట్రాల్లో మాత్రం కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష పార్టీల నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నదని ఆయన ఎద్దేవా చేశారు. ఇందులో భాగంగా
లిక్కర్ స్కాంతో సంబంధం ఉందని ఢిల్లీ ముఖ్యమంత్రి కేజీవాల్, తెలంగాణ ఎమ్మెల్సీ కవితలను సంవత్సరానికి పైగా చెప్తూ తీరా ఎన్నికల సమయంలో అరెస్టులు చేయడం విడ్డూరమన్నారు. మరోవైపు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన బ్యాంకు అకౌంట్లను ఫ్రిజ్
చేసి ఎన్నికల్లో దెబ్బతీయాలని బిజెపి చూస్తుందని తద్వారా ఇండియా కూటమిని దెబ్బతీసి రాజకీయ లబ్ధి పొందాలని బిజెపి చేస్తున్న కుటిల రాజకీయమని ఆయన మండిపడ్డారు. ఇలాంటి నిరంకుశ విధానాలను ప్రజలు అర్థం చేసుకొని తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. దొంగే దొంగ అన్నట్టు అవినీతి మరకలతో నడుస్తున్న బిజెపి ఇండియా కూటమి పైన బలహీనం చేసేందుకు కుట్రలు చేస్తుందని విమర్శించారు. వ్యతిరేకంగా ప్రజలందరూ ఆలోచించి బిజెపిని చిత్తు చిత్తుగా ఓడించాలని కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ ప్రజలకు పిలుపునిచ్చారు.

## నిషేధిత ప్లాస్టిక్కు స్వాధీనం చేసుకున్న నగరపాలక సిబ్బంది.




**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ మార్చి 26/ అక్షరం న్యూస్**
రామగుండం నగర పాలక సంస్థ సిబ్బంది మంగళవారం నగరంలో వివిధ చోట్ల తనిఖీలు నిర్వహించి నిషేధిత ప్లాస్టిక్ స్వాధీనం చేసుకున్నారు. రామగుండం , ఎన్ టి పి సి , గోదావరిఖని చౌరస్తా ప్రధాన రోడ్ల వెంబడి ఉన్న కర్రీ పాయింట్లు , హలీమ్ కేంద్రాల వారికి ప్లాస్టిక్ వాడవద్దని అవగాహన కల్పించారు. థర్మాకోల్ తో తయారు చేసిన ప్లేట్లలో కూడా ఆహార పదార్థాలు వడ్డించరాదని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో రామగుండం నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ జిల్లా అధ్యక్షుడుగా గంధం మల్లికార్జున రావు

**గంధం మల్లికార్జున రావు పేరును ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షులు : మంద ప్రభాకర్**

**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ మార్చి.26/ అక్షరం న్యూస్ :**



బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొత్తగూడెం పట్టణం గాజులరాజం బస్తీకి చెందిన సీనియర్ నాయకులు గంధం మల్లికార్జున్ రావు ను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ నియమించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ రావు మాట్లాడుతూ త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ బీఎస్పీ అభ్యర్థి గెలుపునకు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి బీఎస్పీ గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. అదేవిదంగా నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. బీఎస్పీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ బీఎస్పీ తరపున పోటీ చేసే అభ్యర్దిని గెలిపించి పార్టీకి కానుకగా ఇస్తానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడుగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కో- ఆర్డినేటర్ మాతాపురం బాలన్న, రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన గంధం మల్లికార్జున రావును సాయి,నాగుల రవికుమార్, కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, యర్రంశెట్టి రాజేశ్వరి, కేతిని కుమారి తదితరులు అభినందించారు.

## కాంగ్రెస్ అభిమాని దాసరి లక్ష్మయ్య మృతి...

**నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**ఖమ్మం/ తల్లాడ మార్చి 26 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వీర అభిమాని దాసరి లక్ష్మయ్య(80) మంగళవారం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, ఎర్రి నరసింహారావు, ఎర్రి కృష్ణరావు ఆయన మృతికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు.



## సునీతమ్మ స్వచ్ఛద సంస్థ మండల ఉపాధ్యక్షుడుగా ఎండి సాబర్

**మెదక్ , బ్యూరో, హత్నూర, మార్చ్,26( అక్షరం న్యూస్):**
సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని సునీతమ్మ స్వచ్ఛద సంస్థ అధ్యక్షుడు బి. వి. శివ శంకర్ రావు చేతుల మీదగా నియమక పత్రా అందుకున్న హత్నూర గ్రామానికి చెందిన ఎండి సాబ్ ర్ సునీతమ్మ స్వచ్ఛద సంస్థ మండల ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు ఎండి సాబ్ ర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నియమించినందుకు తన వంతు సేవ సహకారం చేయడానికి నేను కచ్చితంగా ఎన్ని వెడల సునీతమ్మ స్వచ్ఛద సంస్థకు తోడ్పడుతానని తెలిపారు.



# యస్.బి.ఐ.టి.లో ప్రారంభమైన ఐదు రోజుల ఐడియాథన్ వర్క్ షాప్..



**ఖమ్మం/ తల్లాడ మార్చి 26 (అక్షరంన్యూస్)**
సృజనాత్మకతతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అభిప్రాయపడ్డారు. మంగళవారం కళాశాలలో ఐడియాథన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన జి. కృష్ణ మాట్లాడుతూ మారుతున్న సమాజంలో మానవజాతి అభివృద్ధి చెందాలంటే సృజనాత్మకత అవసరమని, అందుకు అవసరమైన సూచనలను వారు ఈ సందర్భంగా విద్యార్థులతో పంచుకున్నారు.ఆర్ ఐవో వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ వర్క్ షాప్ ఐదు రోజుల పాటు జరుగుతుందని, ఈ వర్క్ షాప్ లో విద్యార్థుల ఆలోచనలకు ఒక రూపాన్ని ఇచ్చి, ఒక మంచి నమూనాగా తీర్చడం పై పూర్తి అవగాహన కలుగుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి తెలిపారు. విద్యతో పాటుగా ఇటువంటి వర్క్ షాప్లు నిర్వహించడం వల్ల విద్యార్థులు ఆలోచనలకు పదును పెట్టినట్లు అవుతుందని, క్రొత్త స్టార్టప్స్కు పునాదిగా మారుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లర్నింగ్ వంటి ఆధునిక కోర్సుతో ఉద్యోగాలలో వేటు పడుతున్న ఈ తరుణంలో విద్యార్థులు కొత్త ఆలోచనలతో ఉండకపోతే భవిష్యత్తు ప్రశ్నర్ధకంగా మారుతుందని కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్కుమార్ తెలిపారు. ఈ వర్క్ షాప్ ముగిసే సమయానికి విద్యార్థులలో ఉన్న ఆలోచనలను ఆచరణలో పెట్టి చివరి రోజు ఎక్స్పో నిర్వహిస్తామని వారు తెలిపారు. వర్క్ షాప్ లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ మరియు విజేతలకు బహుమతులు అందజేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఐవో సి.ఈ.ఒ. ఎన్. కార్తిక్, ఎన్. శ్రీకాంత్ వారి సిబ్బందితో పాటుగా కళాశాల యిన్నోవేషన్ సెల్ ఇన్ చార్జిలు డా"యన్. శ్రీనివాసరావు, డా" స్ఫూర్తి, డా" మెర్లిన్ లిండా,డా" సుధీర్ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా" కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు,టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ లారీ ఢీకొని ఒకరు మృతి

**ఎల్లారెడ్డి మార్చి 26 (అక్షరంన్యూస్)**




కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణ పరిధిలోని డీఎస్పీ కార్యాలయం సమీపంలో మంగళవారం ఉదయం సుమారు 8గంటల ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాలిలా ఉన్నాయి ఎల్లారెడ్డి వైపు నుండి మహారాష్ట్రకు చెందిన ఏం హెచ్ 12 ఎన్ ఎక్స్ 7521 నెంబర్ గల లారీ సిమెంట్ లోడ్ తో నిజాంసాగర్ వైపు వెళ్తుంది.అదే వైపు ద్విచక్ర వాహనం పైన అసన్ పల్లి గ్రామానికి చెందిన జి.ప్రశాంత్ (23) పనులు ముగించుకొని నిజాంసాగర్ వైపు వెళు న్న సమయంలో డిఎస్పీ కార్యాలయం సమీపంలో సిమెంట్ లోడ్ తో వెళ్తున్న లారీ వెనక నుండి ద్విచక్ర వాహనం పైన వెళ్తున్న ప్రశాంత్ ను ఢీకొట్టడంతో లారీ టైర్ కింద పడి తల పలికి అక్కడికక్కడే మృతి చెందాడని పోలీసులు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం కోసం పోలీసులు ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీని పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు.

# కవితపై తప్పుడు కేసు బనాయించారు

**కవిత నిర్దోషిగా బయటకు వస్తారు.**

**న్యాయ వ్యవస్థపై గౌరవం, సంపూర్ణ విశ్వాసం ఉంది: ఎంపీ రవిచంద్ర..**



**ఖమ్మం/ తల్లాడ మార్చి 26 (అక్షరంన్యూస్)**
ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఈడీ తప్పుడు కేసు బనాయించి విచారించిందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.ఆమెకు ఏ మాత్రం సంబంధం లేనప్పటికీ రాజకీయ దురుద్దేశంతో కేసు పెట్టి జైలుకు పంపడం తీవ్ర విచారకరం, దురదృష్టకరమన్నారు.కవితను జైలుకు పంపడం పట్ల ఎంపీ రవిచంద్ర తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఢిల్లీలో మంగళవారం తనను కలిసిన విలేఖరులతో మాట్లాడారు.కవిత బెయిల్ పిటీషన్ ఏప్రిల్ 1న విచారణకు వస్తుందని తెలిపారు.మహానేత కేసీఆర్, ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ ఇలాంటి వాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడదని స్పష్టం చేశారు.లోకసభ ఎన్నికల్లో లబ్దిపొందాలని బీజేపీ ఇటువంటి కుట్రలకు పాల్పడుతున్నదని, అటువంటివాటిని తమ తెలంగాణ ప్రజలు భగ్నం చేస్తారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ పట్ల తమకు అపారమైన గౌరవం, సంపూర్ణ విశ్వాసం ఉందని,కవిత నిర్దోషిగా బయటకు వస్తారని ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ ఉన్నారు.

# షెడ్యూల్ ప్రకారం ధాన్యం కోనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

**చివరి గింజ వరకు మద్దతు ధర పై కొనుగోలు**

**వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని**

**ప్రణాళికాబద్ధంగా యాసంగి ధాన్యం కొనుగోలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : శాంతి కుమారి**

**జిల్లాలో 127 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు జిల్లా కలెక్టర్ : ప్రియాంక అల**






**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /మార్చి .26/ అక్షరం న్యూస్**
యాసంగి 2023-24 ధాన్యం వరి కోతల షెడ్యూల్ ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు, వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళికపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐ డి ఓ సి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల , అదనపు కలెక్టర్లు డి. వేణుగోపాల్, విద్యా చందన లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ.. యాసంగి పంట కోతలకు వస్తున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో వరి కోతల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తననియమావళిని అనుసరిస్తూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని, అధికారులు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం చేయాలని, ఎక్కడా ప్రజా ప్రతినిధులు పాల్గోనవద్దని అన్నారు. ప్రతి జిల్లాలో వరికోతలననుసరించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు షెడ్యూల్ రూపోందించుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కల్పించాల్సిన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ తెలిపారు.

యాసంగి పంట కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా 7149 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా, టెంట్లు వంటి ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు, టార్ఫాలిన్లు, గన్ని బ్యాగులు సన్నద్ధం చేసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో రైస్ మిల్లులకు రవాణా చేసేందుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎక్కడ తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన అవసరం లేదనే సందేశం రైతుల వద్దకు వెళ్లేలా అవగాహన కల్పించాలని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు, తేమ శాతంపై విస్తృత అవగాహన కల్పించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

**అత్యంత ప్రాధాన్యతతో త్రాగునీటి సరఫరా పనులు పూర్తి చేయాలి**
వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ త్రాగునీటి సరఫరాలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డు స్థాయిలో త్రాగునీటి సరఫరాకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, త్రాగునీటి పైప్ లైన్ లీకేజీలు అరికట్టాలని తెలిపారు. జిల్లాలో త్రాగునీటి అవసరాల మేరకు బోరు బావులను, పాత త్రాగునీటి సరఫరా మోటార్లను పునరుద్ధరించాలని, త్రాగునీటి సరఫరా నిమిత్తం అవసరమైన పనులను వెంటనే చేపట్టాలని, ఎక్కడ నిధులకు ఆటంకం లేనందున అత్యంత ప్రాధాన్యతతో త్రాగునీటి సరఫరా పనులు పూర్తి చేయాలని అన్నారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ పరిధిలో ఉన్న త్రాగునీటి వ్యవస్థను ఒకసారి పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు పూర్తిచేయాలని తెలిపారు. త్రాగునీటి సరఫరాలో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు సన్నద్ధం కావాలని ప్లాన్ బీ తయారు చేసుకోవాలని అన్నారు.

**జిల్లాలో లక్ష 11,369 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా జిల్లా కలెక్టర్**
వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ,రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు.జిల్లాలో లక్ష 11,369 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా తో 127 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అవసరాన్ని బట్టి అదనపు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను. కొనుగోలు కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాట్లపై చెక్ లిస్ట్ జారీ చేస్తామని ఆ ప్రకారం ఏర్పాట్లు చేసి ధృవీకరణ పత్రం జారీ చేయాలని ఆదేశించారు. మన జిల్లాకు సమీప రాష్ట్రాల నుండి ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున నియంత్రణకు సరిహద్దుల్లో చెక్పోస్టులు ఏర్పాటు చేయాలని చెక్పోస్టుల వద్ద రెవెన్యూ పోలీస్ మరియు అగ్రికల్చర్ అధికారులు విధులు నిర్వహించే విధంగా నివేదికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎంఆర్ రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసి ధాన్యం కొనుగోలు ఎటువంటి తేడాలు ఉన్న కఠిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ను ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రాలకు ఇంచార్జ్ అధికారులను నియమించాలని, కొనుగోలు కేంద్రాల్లో గన్ని సంచులు, టార్పాలిన్లు, మొదలగు అన్ని సౌకర్యాలు కనిపించాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రాన్ని, సీఎంఆర్ మిల్లులను తనిఖీ చేయాలని పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి ని ఆదేశించారు. అనంతరం జిల్లాలోని త్రాగునీటి సమస్యలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో త్రాగునీటికి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ ఈ సదాశివం, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, డిఎం సివిల్ సప్లై త్రినాథ్ బాబు, జిల్లా సహకార శాఖ అధికారి ఖుర్షీద్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దారస్వార్ సాయిలు కు సన్మానం



**మద్నూర్ /మార్చ్ 26 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దారస్వార్ సాయిలు కు మెనూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా తో సన్మానం చేసి అభినందించడం జరిగింది. మంగళవారం రోజున గ్రామ పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గంగారాం మారేపల్లి, మాజీ సర్పంచ్ విట్టల్ గురూజీ, రైస్ ఖాన్, మేరాజ్, అశోక్ పటేల్, మద్నూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్ ఆధ్వర్యంలో దారస్వార్ సాయిలు కు శాలువా, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. దారస్వార్ సాయిలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అది ష్టనం, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావుకు నాపైన నమ్మకం తో మండల పార్టీ పదవి అప్పజెప్పడం జరిగిందని తెలిపారు. అన్ని వర్గాల వారి యొక్క ఆశీర్వాదం తో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు నా వంతు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తోనే పేద ప్రజలకు, సంక్షేమ పథకాలు లబ్ధిచేకూర్చడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన వంటి హామీలను అమలు చేస్తున్న విధానం ప్రజలకు తెలుసునని తెలిపారు. రాష్ట్రంలో బి. ఆర్. ఎస్. పార్టీ, బీజేపీ పార్టీకి ప్రజలు ఎవరు కూడా నమ్మరని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 17 లో 16 ఎంపీ సీట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీ తో గెలుపొందటం ఖాయం అని తెలిపారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ క్రియశిలా నాయకులు, యువకులు ఒక సైనికులుగా ఉండి కాంగ్రెస్ పార్టీకి సేవాలు అందించి ప్రజలలో సంక్షేమ పథకాలు తీసుకోవెలల్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో నిసార్ హుస్సేన్, షేక్ మోసిన్ , నాజరోద్దీన్, లక్ష్మణ్ సెట్, భీమ్ రావు పటేల్, అబ్బు, మహేష్ , వాటానాల్వార్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్లమెంటరీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుకి ఘన స్వాగతం పలికిన... ఖమ్మం జిల్లా బిజెపి శ్రేణులు



**ఖమ్మం/తల్లాడ మార్చి 26 (అక్షరంన్యూస్)**
భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా పార్లమెంటరీ అభ్యర్థిగా తాండ్ర వినోద్ రావు అభ్యర్థిత్వాన్ని భాజపా అధిష్టానం ప్రకటించారు. మంగళవారం వినోద్ రావు హైదరాబాదు నుంచి ఖమ్మం చేరుకునే శుభసందర్భంలో ఖమ్మం జిల్లా నాయకులగూడెం గ్రామం వద్ద బిజెపి జిల్లా శ్రేణులు వినోద్ రావు కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాజపా అధిష్టానం ఈ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా నన్ను ఖరారు చేసినందుకు నేను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి హెూంశాఖ మాత్యులు అమిత్ షా కి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా కి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కి జాతీయ నాయకులు సుధాకర్ రెడ్డి కి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ కి అధిష్టానానికి భారతీయ జనతా పార్టీకి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఖమ్మం జిల్లాలో పార్టీని మరింత అభివృద్ధి చేసి గెలుపే లక్ష్యంగా ఖమ్మం పార్లమెంటును కూడా గెలిచి మోడీ సర్కార్లో 400 సీట్లలో మన ఖమ్మం కూడా గెలిపించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శిలు శ్యామ్ రాథోడ్, నున్న రవి, సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు నాయుడు రాఘవరావు మున్నా మిశ్రా వీరంరాజు, తల్లాడ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, గాదె కృష్ణారావు, వాడవల్లి నాగేశ్వరరావు ఎల్లంకి సుధాకర్, జిల్లా రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శివ కళ్యాణం ఉత్సవాలకు ముస్తాబైతున్న రాజన్న ఆలయం...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చు - 26 (అక్షరం న్యూస్):**
ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోతేది:27-03-2024 బుదవారము నుండి తేది: 31-03-2024 ఆదివారమువరకు (5) రోజులపాటువా రాజన్న ఆలయంలో శ్రీస్వామివారి శివకళ్యాణోత్సవము నిర్వహించబడును. తేది: 28-03-2024 గురువారము రోజున %౯ా%.. గం.10.50 ని.లనుండి గం.12.55ల వరకు శ్రీపార్వతీరాజరాజేశ్వర స్వామివార్ల కళ్యాణమహోత్సవము చైర్మన్ గెస్ట్ హౌస్ ముందు భాగంలో నిర్వహించుటకు కళ్యాణవేదిక ఏర్పాటు మరియు ఆలయ విమాన గోపురానికి మరియు ఆలయ ఆవరణ లో విద్యుటదీపాల ఏర్పాటు యాగశాల శివకళ్యాణ మహోత్సవం నకు చలువ పందిర్లు ,క్యూలైన్లు ,కల్యాణ ,ఇతరత్రా ఏర్పాటుచేశారు, మరియు తేది:30-03-2024 శనివారము రోజున సాయంత్రం గం.3.05 ని.లనుండి శ్రీస్వామివారి రథోత్సవము నిర్వహించబడును.




# పట్టపగలు యువకుడి దారుణ హత్య

**పాల్వంచ, మార్చి 26 (అక్షరంన్యూస్)**
పట్టపగలే ఓ యువకుడు దారుణ హత్యకు గురైన ఘటన పాల్వంచ మండలం ఆరేపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన బోయ నవీన్ (25) అనే యువకుడు ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడు. అయితే ఇవాళ ఉదయం తన తల్లిదండ్రులను పొలం వద్ద వదిలి ఆటోపై ఇంటికి వెళ్తున్నారు. ఈ క్రమంలోనే హెల్మెట్ ధరించిన ఇద్దరు ఆగంతకులు బైక్పై వచ్చి నవీన్పై విచక్షణా రహితంగా కత్తులతో దాడి చేసి హతమార్చారు.కాగా, రోడ్డుపై వెళ్తున్న వారు, ఆ ప్రాంతంలో పొలం పనులు చేస్తున్న వారు హత్య జరుగుతుండగా చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు.. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు హత్యకు గల కారణాలను ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసుకుని హంతకుల ఆచూకీ కోసం గాలిస్తున్నారు.కాగా, హత్యకు అక్రమ సంబంధమే కారణం అనే అనుమానాలు వ్యక్తం మవుతు



## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవలలో ప్రభ బండ్ల ను ప్రారంబించిన బి. జె. పి. జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్




వరంగల్ జిల్లా /గీసుకొండ మండలం /అక్షరం న్యూస్ :భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ నాయకులు డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభ బండ్లను ప్రారంభించిన వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట. రవికుమార్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా.. నియోజకవర్గ ప్రజలకు లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు ఉండాలని నర్సంపేట నియోజకవర్గ నాయకులు డా. శ్రీ.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఏర్పాటు చేసిన ప్రభ బండ్లను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహా రాములు, జిల్లా ఉపాధ్యక్షులు, కంబంపాటి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి, రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో - కన్వీనర్, కట్ల రాంచంద్రా రెడ్డి, పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు, పట్టణ కౌన్సిలర్స్, మండల అధ్యక్షులు ఆబోతు రాజు, గంగిడి మహేందర్ రెడ్డి, బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, నేదురు రాజేందర్, సొంటిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, సంగెపు శంకర్, వరంగల్ జిల్లా పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ శ్రీరంగం సాగర్, మండల ఇంచార్జ్ లు,బీజేవైఎం అధ్యక్షులు, మహిళా మోర్చా,నియోజకవర్గ నాయకులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు,వివిధ మోర్చాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరంగల్ తూర్పు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన బి.జె.పి ముఖ్యనేతలు



వరంగల్ జిల్లా /తూర్పు నియోజకవర్గం /అక్షరం న్యూస్ :వరంగల్ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు గంట రవి కుమార్ అధ్యక్షతన నిర్వహించిన వరంగల్ తూర్పు ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు తో కలిసి పాల్గొన్న బీజేపీ పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్.ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదీ నాయకత్వంలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా నాకు ఈ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజానీకానికి సేవ చేసే అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నాననీ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు అహర్నిశలు నా గెలుపు కోసం కృషి చేయాలని పార్టీ కార్యకర్తలను నన్ను నమ్ముకున్న అందరినీ కంటికి రెప్పలా కాపాడుకు%శీ%టానని పార్టీ శ్రేణులను కలుపుకొని ముందుకు వెళ్ళి ఘనమైన విజయాన్ని సాధిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్,కుసుమ సతీష్,తూర్పు నియోజవర్గ పార్టీ డివిజన్ అధ్యక్షులు, పదాదికారులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న చేరికలు పర్వం. ఖాళీ అవుతున్న, బి.ఆర్. ఎస్



హన్మకొండ జిల్లా /ఆత్మకూరు మండలం /అక్షరం న్యూస్ :కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అంటూ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. మంగళవారం హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలోని జి ఎస్ ఆర్ గార్డెన్ లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన వివిధ గ్రామాల ఉపసర్పంచులు వార్డ్ మెంబర్లు ఆ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు.

## మండలం లోని పలు గ్రామాల్లో ఎరువుల దుకాణంల తనిఖీ

**తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి వంశీ కృష్ణ**



చొప్పదండి /కరీంనగర్, మార్చి 26 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని కాట్నపల్లి, చొప్పదండి, రుక్మపూర్ ,ఆర్నకొండ లోని ఎరువుల దుకాణం లలో ఎరువుల బస్తాల నిల్వలు ఫైవ్యాస్ యాప్ ద్వారా తనిఖీ చేసి ఇన్స్పెక్షన్ నిర్వహించడం జరిగిందని చొప్పదండి మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మంగళవారం రోజున మండలం లోని పలు గ్రామాల్లో ఎరువుల దుకాణం లను తనిఖీ చేయటం జరిగినదని అన్నారు.

## లయన్స్ క్లబ్ జిల్లా 320 జీ ఉప గవర్నర్ గా మోర భద్రేశం ఎన్నిక

- 320జీ 2024-2025 సంవత్సరానికి
- ఉప గవర్నర్ గా మోర భద్రేశం ఎన్నిక




చొప్పదండి /కరీంనగర్, మార్చి 26 (అక్షరం న్యూస్ )

లయన్ జిల్లా 320 జి 2024-2025 సంవత్సరానికి రెండవ ఉప గవర్నర్ పదవికి ఉత్కంఠభరితంగా జరిగిన ఎన్నికల్లో చొప్పదండి లయన్స్ క్లబ్ సభ్యులు, జిల్లా అదనపు కార్యదర్శి లయన్ మోర భద్రేశం భారీ మెజార్టీతో గెలుపొందారు.

లయన్స్ క్లబ్ లో గత 12 సంవత్సరాల నుండి నిరంతర సేవా దృక్పథంతో పనిచేసి అందరి హృదయాలను గెలుచుకున్న మోర భద్రేశం ని 320 జి పరిధిలోని 103 క్లబ్ ల నుండి వచ్చిన సభ్యులు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించారు.

మోర భద్రేశం విజయంలో కీలకపాత్ర వహించిన చొప్పదండి లయన్స్ క్లబ్ వారు మోర భద్రేశం కి ఓటు వేసిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారిని లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహేశుని మల్లేశం, సెక్రటరీ దూస రాము ,కోశాధికారి మామిడి రాజేష్ పవార్, సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ సభ్యులు లయన్ కొల్లూరి ఆనందం, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ వల్లాల క్రిష్ణహరి, పెద్ది లక్ష్మికాంతం, తాటికొండ శ్రీనివాస్, కొల్లూరి జితేందర్, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్స్ చింతల రవి, తొడుపునూరి లక్ష్మయ్య, నలుమాచు సుధాకర్ గొల్లపెల్లి నరేష్, లయన్ సభ్యులు తొడుపునూరి సత్యనారాయణ, అనంతరెడ్డి, సిరిపురం రాజు,తాటిపెల్లి శివకుమార్ పాల్గొన్నారు.

## చేవెళ్లలో బీఆర్ ఎస్ గెలుపుకు కృషి : మున్సిపల్ చైర్మెన్ రేఖాయాదగిరి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 26/ అక్షరం న్యూస్ : చేవెళ్ళ గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తామని నార్సింగి మున్సిపాలిటీ మున్సిపల్ చైర్మెన్ రేఖ యాదగిరి స్పష్టం చేశారు. మంగళవారం చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సన్నాహక ప్రక్రియలో భాగంగా ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్ గారి అధ్యక్షతన రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్ను మున్సిపాలిటీ చైర్మెన్ రేఖాయాదగిరి పార్టీ నాయకులతో కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలను చిత్తు చిత్తుగా ఓడించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వట్టినాగులపల్లి మాజీ ఎంపీటీసీ నాగేష్ యాదవ్, డి వెంకటేష్, బి విష్ణు, రాజు, యాదయ్య, బక్కని సాయి, బెంజిమెన్, విక్రమ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాల కొరకు ఇసుకను ఉచితంగా అనుమతి ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు
- ఇసుకను అక్రమ రవాణా చేసి కోట్ల రూపాయలు దండుకున్న గత ప్రభుత్వం
- కాంగ్రెస్ జిల్లా చేనేత సెల్ అధ్యక్షులు గోనె ఎల్లప్ప




రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ మార్చ్ 26 (అక్షరం న్యూస్):


తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాల కొరకు ఇసుకను ఉచితంగా రవాణా చేసుకోవచ్చని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుమతి ఇచ్చారని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ చేనేత సెల్ అధ్యక్షులు గోనె ఎల్లప్ప అన్నారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్థానికంగా ప్రజల అవసరాల కొరకు ఇసుకను ఉచితంగా రవాణా చేసుకోవచ్చని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ట్రాక్టర్ యజమానులు అక్రమాలకు పాల్పడిన కృత్రిమ కొరత సృష్టించిన ఊరుకునేది లేదని హెచ్చరించారు. గత ప్రభుత్వం జిల్లాలో ఇసుకను అక్రమ రవాణా చేసి కోట్ల రూపాయలు దండుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇసుకను ఉచితంగా సరఫరా చేసుకొనుటకు అనుమతి ఇచ్చిందని అన్నారు. ఇసుకను అధిక ధరలకు అమ్మిన ఊరు బయట అక్రమంగా డంపులు చేసిన అనుమతిని మించి అధిక ట్రిప్పులు చేసిన సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా చేనేత ప్రధాన కార్యదర్శి గుడ్ల వెంకన్న, ఉపాధ్యక్షులు మల్లేశం గౌడ్, బైరగుని రమేష్ గౌడ్, మల్యాల రమేష్, రాగుల రాములు, లక్ష్మీపతి, బూట్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన మైలారం ప్రదీప్ కుమార్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 26/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్రెడ్డిలను నార్సింగి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మైలారం ప్రదీప్కుమార్ మర్యాదపూర్వకంగా కలిసిన దృశ్యం

## సీఎం రేవంత్రెడ్డిని కలిసిన తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 26/ అక్షరం న్యూస్ : కాంగ్రెస్ పార్టీనే నమ్ముకొని తాను పని చేసినందుకు తనను గుర్తించిన అధిష్టానం తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ గా నియమించడం సంతోషంగా ఉందని బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంను మంగళవారం జూబ్లీ హిల్స్ ఎంపి కార్యాలయంలో నిర్వహించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. నిరంతరం పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని తెలిపారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా దుద్దాల లక్ష్మీనారాయణ



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 26/ అక్షరం న్యూస్ : బీజేపీ పార్టీనే ప్రజలు పూర్తిగా విశ్వసిస్తున్నారని బిజెపి ఓబీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షునిగా రెండవ సారి ఆయనను జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. సీఎం రేవంత్రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్లు ప్రజలను మోసం చేసే పనిని పెట్టుకున్నారన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అత్యధిక స్థానాలు పొందేలా పని చేయడం జరుగుతుందని తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 26/ అక్షరం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో పీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి, తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ లు రాష్ట్రంలో లోక్సభ ఎన్నికల నేపథ్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం లో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రత్యేకంగా కలిసి మాట్లాడారు.


## హెచ్ ఎండీఏ జాయింట్ కమిషనర్కు వినతిపత్రాన్ని అందజేసిన కౌన్సిలర్ పద్మారావు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 26/ అక్షరం న్యూస్

మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ పార్కు, ఓపెన్ స్థలాలు, కమ్యూనిటీ హాల్ల సమస్యలను పరిష్కరించాలని హెచ్ ఎండీఏ జాయింట్ కమిషనర్ అమరపాలి కట్టను కౌన్సిలర్ పద్మారావు కలిసి వివరించారు. ఈ మేరకు సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ విషయం పై స్పందించిన ఆమె హెచ్ ఎండీఏ కార్యదర్శిని ఎంక్వైరీ, రిపోర్ట్ కోసం ఆదేశాలను జారీ చేశారు. సీడీఎంఏ డైరెక్టర్ దివ్యను సైతం కలిసి విషయంపై పిర్యాదు చేశారు. ఈ అంశాన్ని జిల్లా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని కౌన్సిలర్ వెల్లడించారు.

# మహిళల అభ్యున్నతికి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తం : కౌన్సిలర్ శివారెడ్డి






రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 26/ అక్షరం న్యూస్ : మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు సయోధ్య హెూమ్ ఫర్ ఉమెన్ ఇన్ నీడ్ స్వచ్ఛంద సంస్థ, జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయని నార్సింగి మున్సిపాలిటీ ఐదో వార్డ్ శివారెడ్డి వెల్లడించారు. గత నెల 25 వ తేదీన కోకాపేట్ డ్వాక్రా భవనంలో వంటల మీద 30 మంది బలహీన వర్గాలకు చెందిన మహిళలకు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ నెల రోజులు విజయ వంతంగా నిర్వహింపబడిన ఈ కార్యక్రమం ముగింపు వేడుకలో సర్టిఫికేట్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ రెడ్డి, స్వామి మెప్మా సెక్షన్, జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ అధికారి సాయి శ్రీనివాస్, సయోధ్య కార్యదర్శి మృదుల వేములపాటిలు పాల్గొని ట్రైనింగ్ లో పాల్గొన్న మహిళలకు సర్టిఫికేట్ లు పంపిణీ చేశారు.

## కలిసికట్టుగా ఆర్థిక సహాయం అందజేత...



కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 26 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం పొలంపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఖమ్మం తిరుపతి అనే గ్రామ పంచాయతీ సిబ్బంది కుటుంబానికి గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో సహాయ సహకారం అందించి వారికి తోచిన విధంగా 90 వేల రూపాయలను మంగళవారం గట్టుదుద్దనపల్లి సహకార సంఘం లో మృతుడి చిన్న కుమార్తె కావ్య పేరు మీద ఫిక్సుడ్ డిపాజిట్ చేసి వారి కుటుంబానికి బాండును అందజేసారు. తిరుపతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడంలో అన్నివిధాలా ముందుండి నడిపించిన పొలంపల్లి గ్రామ ఎంపీటీసీ బండారి రమేష్ కి తిరుపతి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిటీసి రమేష్ మాట్లాడుతూ..... బాధిత కుటుంబ పరిస్థితిని చూసిన గ్రామ ప్రజలు స్పందించి అడగగానే వారికి తోచిన సహాయాన్ని అందించి ఆ కుటుంబాన్ని అందుకున్నందుకు గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపుతూ, గ్రామంలో ఎవరికి ఏ ఇబ్బందీ వచ్చినా మానవత్వంతో ఇలాగే సహయ సహకారాలు అందించి ఆదుకుంటూ అందరూ కలిసికట్టుగా ఉండాలని కోరారు. గ్రామంలో ఆపదలో ఉన్న వారికి నేనున్నానంటూ ముందుండి తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ నిరంతరం ప్రజా సేవలో ముందుండే ఎంపీటీసీ రమేష్ ను ప్రజలు అభినందించారు.

## గోదావరి చెక్ పోస్ట్ వద్ద జెసి వాహనాల తనిఖీ



గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/మార్చి 26/అక్షరం న్యూస్:

ఎన్నికల విధి నిర్వహణలో భాగంగా మంగళవారం గోదావరిఖని గోదావరి చెక్ పోస్ట్ వద్ద పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ఐఏఎస్ లోకల్ బాడీ అరుణ శ్రీ గోదావరిఖని ఏసిపి రమేష్ రామగుండం తాసిల్దార్ కుమారస్వామి లు వాహనాలను తనిఖీ చేశారు వాహనాల్లో డబ్బులు తరలించవచ్చని అవకాశం ఉన్నందున వాహనాల తనిఖీలు నిర్వహించారు.

## ఎన్నికల నిర్వహణకై పోలింగ్ సిబ్బంది

- మొదటి విడత శిక్షణ త్వరితగతిన పూర్తి చేయాలి..
- జిల్లా కలెక్టర్ గౌతమ్



ఖమ్మం/ తల్లాడ మార్చి 26 (అక్షరంన్యూస్)

రానున్న లోకసభ ఎన్నికల నిర్వహణకై పోలింగ్ సిబ్బంది మొదటి విడత ర్యాండమైజేషన్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ మంగళవారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లాలోని 1459 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి పీవో, ఏపీవో, ఎంవో ల జాబితా సిద్ధం చేయాలన్నారు. వాస్తవ సిబ్బంది ఆవశ్యకతతో పాటు, రిజర్వ్ సిబ్బంది జాబితాలో ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణకు

5840 మంది సిబ్బంది అవసరం ఉండగా, 20 నుండి 30 శాతం రిజర్వ్ సిబ్బందితో కూడిన జాబితా సిద్ధం చేయాలన్నారు. నిబంధనల మేరకు పే స్కెల్, కేటగిరిని బట్టి, పీవో, ఏపీవో, ఓపివో ల నియామకం చేయాలన్నారు. ఎంపికచేసిన సిబ్బందికి సమాచారం అందించి, శిక్షణలో పాల్గొనేలా చర్యలు చేపట్టి, మొదటి విడత శిక్షణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, ఏఎస్వో కిషోర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల పార్లమెంట్‌లో ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

- జిద్దుకు తీసుకోని అయినా చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజారిటీ తో గెలిపిస్తాం : మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- కెసిఆర్ ని నిశానే లేకుండా చేసేస్తా అన్ని సీఎం రేవంత్ రెడ్డి అన్నడం విడురంగ ఉందన్నారు.
- కెసిఆర్ కుటుంబ ఇబ్బందులో ఉన్నప్పుడు పార్టీ వదిలి వెళ్తున్నారు. తెలంగాణ ప్రజలు వారిని వూరికే వదలరు.
- చదువుకున్న వ్యక్తి బి ఆర్ ఎస్ పార్టీ ని మోసం చేయండం సరికాదు అన్నారు. : ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం
- 100రోజులు దాటింది 4000వేల పైన్షన్ ఏమైంది. రైతుబంధు ఏమైందని ప్రశ్నించారు.
- పార్టీ ఓడిపోయిన అంత మాత్రాన పార్టీని విడడం సరికాదు. : మల్లేశం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 26/ అక్షరం న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సన్నాహాక ప్రక్రియలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అధ్యక్షతన నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఓం కన్వెన్షన్ లో రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఎమ్మెల్సీలు సురభి వాణీ దేవి, యెగ్గే మల్లేశం, దయానంద్ గుప్తా, చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రజలతో మమేకం అయిన ఒక మంచి వ్యక్తి అని, జడ్పీ చైర్మన్ గా, ఎమ్మెల్సీగా ఈ ప్రాంతానికి సేవ చేశారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల గొంతుకగా జ్ఞానేశ్వర్ వాణి పార్లమెంట్ లో వినిపించేలా చేద్దామన్నారు. 96 కులాల బీసీ ఐక్య వేదికను ఏర్పాటు చేసి అందరి ఐక్యతకు పాటు పడ్డారని కొనియాడారు. నేడు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోతే ప్రస్తుత ఎంపీ కష్టకాలంలో పార్టీని వదిలి వెళ్లారని, నాడు స్థానిక ప్రజలకు తెలియని రంజిత్ రెడ్డిని కేసీఆర్ చెప్పారని ఎంపీగా బీఆర్ఎస్ కారు గుర్తుతో గెలిచిన వారు ఇపుడు మనకు ప్రత్యర్థులుగా పోటీ చేస్తున్నారని వారికి ఈ ప్రాంత ప్రజలు ఓటుతో సమాధానం చెప్పాలన్నారు. రారాజేంద్రనగర్ బి ఆర్ ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కర్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ చైర్మన్ రేఖ యాదగిరి, గండిపేట మండల అధ్యక్షులు నరసింహ, మణికొండ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి, కౌన్సిలర్లు ఉషారాణి, అరుణ, శివారెడ్డి, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, గణేష్ గుప్తా, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి...

- రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ లో

పాల్గొన్న జిల్లా కలెక్టర్ గౌతమ్..



ఖమ్మం /తల్లాడ మార్చి 26 (అక్షరంన్యూస్)

యాసంగి 2023-24 ధాన్యం వరి కోతల

షెడ్యూల్ ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు, వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళికపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్ లతో కలిసి

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన

కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, యాసంగి పంట కోతలకు వస్తున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో వరి కోతల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరిస్తూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని, అధికారులు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం చేయాలని, ఎక్కడా ప్రజా ప్రతినిధులు పాల్గోనవద్దని అన్నారు. ప్రతి జిల్లాలో వరికోతల ననుసరించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు షెడ్యూల్ రూపోందించుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కల్పించాల్సిన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ తెలిపారు.

యాసంగి పంట కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా 7149 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా, టెంట్లు వంటి ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగులు సన్నద్ధం చేసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో రైస్ మిల్లులకు రవాణా చేసేందుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎక్కడ తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన అవసరం లేదనే సందేశం రైతుల వద్దకు వెళ్లేలా అవగాహన కల్పించాలని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు, తేమ శాతంపై విస్తృత అవగాహన కల్పించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైస్ మిల్లర్ల వద్ద హమాలీల కొరత రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం రైతులు ధాన్యాన్ని తీసుకుని వచ్చే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో వరిసాగు చేస్తున్న రైతులకు సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ట్యాగింగ్ చేయాలని, ప్రణాళిక బద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సిఎంఆర్ రా రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు.

వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ త్రాగునీటి సరఫరాలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డు స్థాయిలో త్రాగునీటి సరఫరాకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, త్రాగునీటి పైప్ లైన్ లీకేజీలు అరికట్టాలని తెలిపారు. జిల్లాలో త్రాగునీటి అవసరాల మేరకు బోరు బావులను, పాత త్రాగునీటి సరఫరా మోటార్లను పునరుద్ధరించాలని, త్రాగునీటి సరఫరా నిమిత్తం అవసరమైన పనులను వెంటనే చేపట్టాలని, ఎక్కడ నిధులకు ఆటంకం లేనందున అత్యంత ప్రాధాన్యతతో త్రాగునీటి సరఫరా పనులు పూర్తి చేయాలని అన్నారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ పరిధిలో ఉన్న త్రాగునీటి వ్యవస్థను ఒకసారి పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు పూర్తిచేయాలని తెలిపారు. త్రాగునీటి సరఫరాలో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు సన్నద్ధం కావాలని ప్లాన్ బీ తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతి మున్సిపాలిటీలో చివరి వార్డ్, గ్రామాలలో చివరి ప్రాంతం వరకు త్రాగునీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సరఫరాకు సంబంధించిన ప్రతి అంశాన్ని రోజు పర్యవేక్షించాలని, ప్రజలకు నీటి సరఫరా లో అంతరాయం ఏర్పడితే ప్రత్యామ్నయ ఏర్పాట్లు సత్వరమే చేయాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్య కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మేర ప్యాడి క్లీనర్లు వేయింగ్ యంత్రాలు , తేమ యంత్రాలు, ఇతర సామాగ్రి సన్నద్ధం చేస్తున్నామని, వేసవి దృష్ట్యా అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని, ఎన్నికల దృష్టిలో ఉంచుకొని ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఖరీఫ్ 2023-24 సీజన్ కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ సకాలంలో పూర్తి చేసే విధంగా రైస్ మిల్లులను పర్యవేక్షిస్తా మని అన్నారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు పూర్తి స్థాయి సామర్థ్యంతో నడిచి ప్రతి రోజూ నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు భారత ఆహర సంస్థకు రా రైస్ డెలివరీ సరఫరా చేస్తామని అన్నారు. త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బోర్ వెల్ రిపేర్లు, ఫ్లషింగ్ చేపట్టినట్లు తెలిపారు. హ్యాండ్ పంప్ లు పూర్తి స్థాయిలో పనిచేయునట్లు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్త గా 302 బోర్లు మంజూరు చేశామన్నారు. పాలేరు రిజర్వాయర్ నుండి ఖమ్మం పట్టణానికి నీటి సరఫరా ఉన్నట్లు ఆయన తెలిపారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేనిచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు ఆయన అన్నారు.




ఈ వీడియో సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, డిపిఓ హరికిషన్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, డిఎమ్ సివిల్ సప్లయిస్ శ్రీలత, ఎఫ్సిఐ ఆర్ఎం రంగ ప్రసాద్ నాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# ఇరిగేషన్, రెవిన్యూ అధికారులతో భూసేకరణ సమీక్ష...

**జిల్లా కలెక్టర్ గౌతమ్**




ఖమ్మం/ తల్లాడ మార్చి 26 (అక్షరంన్యూస్)

జిల్లాలో నీటిపారుదల శాఖకు సంబంధించి పురోగతిలో ఉన్న ప్రాజెక్టుల భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో భూసేకరణకు సంబంధించి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీటిపారుదల శాఖకు సంబంధించి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్, మున్నేరు రిటెయినింగ్ వాల్ తదితర ప్రాజెక్టుల విషయంలో కావాల్సిన భూసేకరణ చర్యలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సీతారామ లింక్ కెనాల్ కు సంబంధించి జూలూరుపాడు, ఏన్కూరు ఎన్ఎస్పీ మెయిన్ కెనాల్ 22 కి.మీ. మేర నిర్మాణానికి 103 ఎకరాల అదనపు భూసేకరణ విషయమై ఎంజాయ్మెంట్ సర్వే చేయాలన్నారు. నాచారం, లింగన్నపేట, ఏన్కూరు గ్రామాల గుండా పోయే కెనాల్ కు భూ సేకరణ వేగవంతం చేయాలన్నారు. మున్నేరు రిటెయినింగ్ వాల్ నిర్మాణం కొరకు ఖమ్మం అర్బన్ మండలంలో ఖమ్మం, బురహాన్ పురం, దానవాయిగూడెం, మల్లెమడుగు, ఖమ్మం రూరల్ మండలంలో పోలేపల్లి, ఎదులాపురం, గుర్రాలపాడు, గుడిమల్ల గ్రామాల్లో 190 ఎకరాల భూసేకరణ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాయ్మెంట్ విషయంలో తిరిగి నీటిపారుదల, రెవిన్యూ శాఖల అధికారులు జాయింట్ సర్వే చేపట్టి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, నీటిపారుదల శాఖ సిఇ లు విద్యాసాగర్, శ్రీనివాస రెడ్డి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, నీటిపారుదల శాఖ ఎస్ఇ లు, ఇఇ లు, డిఇ లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన టెట్ పరీక్ష ఫీజును వెంటనే తగ్గించాలి




**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినా బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవిగౌడ్**

రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ మార్చ్ 26 (అక్షరం న్యూస్): తెలంగాణ రాష్ట్రం లో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ పెంచిన ఫీజును కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తగ్గించాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రవి గౌడ్ తెలంగాణ భవన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం 2024 కి సంబదించిన ఫీజులను పెంచడం పేద నిరుద్యోగ అభ్యర్థుల కు అన్యాయం చేయడమే నని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన టెట్ నోటిఫికేషన్ ఈ నెల 27 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానున్న సందర్భంలో ఈ సారి అప్లికేషన్ ఫీజులు భారీగా పెంచడం తో నిరుద్యోగుల పైన ఫీజు భారం మోపడమే అవుతుందని మండిపడ్డారు. టెట్ పరీక్ష ఫీజు గత ప్రభుత్వంలో 2021 లో 200 రూపాయలు 2022 లో 300 రూపాయలు గత 2023 లో రెండు పేపర్లు గాను 400 రూపాయలు నిర్ణయించారని ఈ 2024 సంవత్సరం నోటిఫికేషన్ లో ఒక పేపర్ కు దరఖాస్తు చేసుకుంటే వెయ్యి రెండు పేపర్లు కు దరఖాస్తు చేసుకుంటే రెండు వేల రూపాయలు చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అకస్మాత్తుగా ఒకే సారి ఫీజు పెంచడం ద్వారా అభ్యర్థులు అనేక రకాలుగా ఆర్థిక సమస్యలకు గురి అవుతున్నారని ప్రభుత్వం నిరుద్యోగుల పైన అప్లికేషన్ల పేరుతో వసూలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాక ముందు ఇచ్చినటువంటి హామీలు అమలుకు నోచుకోకవడం ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోటీ పరీక్షలకు ఎలాంటి అప్లికేషన్ ఫీజులు వసూలు చేయమని ఎన్నికలలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ అప్లికేషన్ల ఫీజు పేరుతో భారీగా వసూలు చేయడం సిగ్గుచేటని నిరుద్యోగ యువతకు అన్యాయం చేయడమేనని అన్నారు. ప్రజా ప్రభుత్వం అంటే ఇదేనా అని ఫీజుల పేరుతో నిరుద్యోగుల పైన బారం మోపడమెనా ఫీజులు 150 శాతం నుండి 300 శాతం టెట్ పరీక్ష ఫీజుల పెంపు పై ప్రభుత్వం పునరాలోచన చేయాలని పెంచిన ఫీజులు తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నాయకులు నవీన్, పోతర్ల వంశీ, గౌరు రాకేష్, సూర రంజిత్, కందుకూరి విజయ్, కొడం వెంకటేష్, నరేష్, అషూ, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# వీర్నపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




రాజన్న సిరిసిల్ల జిల్లా / ఎల్లారెడ్డిపేట/అక్షరం న్యూస్ / మార్చి 26 బీ

వీర్నపల్లి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించి,పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే అంశాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు విధులు నిర్వహించాలని బ్లూకోట్స్ టీమ్లు 24 గంటలపాటు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.లోక్ సభ ఎన్నికల సందర్బంగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేసారు. పోలీస్ అధికారులంతా , నిస్పక్షపాతంగా, పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో గల పోలింగ్ కేంద్రాలను ప్రతి ఒక్కరు విధిగా సందర్శించి ఏమైనా లోటు ఉన్నట్లయితే వెంటనే పై అధికారులకు తెలపాలన్నారు.పోలీస్ సిబ్బందికి కేటాయించిన గ్రామాలను తరచు పర్యటిస్తూ గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు.స్టేషన్ పరిధిలోగల సమస్యాత్మక , సున్నితమైన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు అక్కడి పరిస్థితులపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలన్నారు. ఎస్పీ గారి వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ రమేష్ ,సిబ్బంది ఉన్నారు.

## నేడు తల్లాడ లో కాంగ్రెస్ పార్టీ సమావేశం..



ఖమ్మం/ తల్లాడ మార్చి 26 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం వెంకటగిరి క్రాస్ రోడ్ ఆర్.బి గార్డెన్ ఫంక్షన్ హాల్ బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు కాపా సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ రానున్నారని వెల్లడించారు. తల్లాడ మండలం నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# మృతుడి కుటుంబానికి భరోసానిచ్చిన అంతర్యామి ఫౌండేషన్...

మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 26/అక్షరం న్యూస్:- విలేజ్ కేసముద్రం గ్రామంలో ఇటీవలే ఏర్పాటైన అంతర్యామి సేవా ఫౌండేషన్ విలేజ్ కేసముద్రం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తులు మరణించినట్లైతే వారి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి అండగా నిలవడమే ముఖ్య లక్ష్యంగా పనిచేస్తోందని కమిటీ బాధ్యులు తెలిపారు.ఈ నేపథ్యంలో సోమవారం నాడు విలేజ్ కేసముద్రం గ్రామానికి చెందిన బొల్లోజు రాజేష్ మరణించగా వారి కుటుంబానికి రూ.8000 ఆర్దిక సహాయం చేసి మేమున్నామంటూ అంతర్యామి అండగా నిలిచింది.ఇటువంటి మంచి కార్యక్రమాలతో ముందుకు వచ్చినందుకు గ్రామస్థులు నిర్వహకులని ప్రశంసించారు...

# కెసిఆర్ ను కలిసిన వరంగల్ బిఆర్ఎస్ఎంపి అభ్యర్థిని కావ్య



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) మార్చి 26 :

మాజీ ముఖ్యమంత్రి బి.ఆర్.ఎస్ పార్టీ అధినేత, కల్వకుంట్ల చంద్రశేఖర రావును బి.ఆర్.ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మంగళవార %శీ% హైదరాబాదు లో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాన్ని అందజేశారు, ఈ సందర్భంగా డాక్టర్ కావ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో వరంగల్ పార్లమెంట్ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థిగా తనను నిలబెట్టినందుకు మాజీ ముఖ్యమంత్రికి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో గెలుపొంది తన విజయాన్ని కే.సీ.ఆర్ కు కానుకగా ఇస్తానని డాక్టర్ కడియం కావ్య తెలిపారు.

# శ్రీరామచంద్ర ఆలయ ప్రారంభోత్సవానికి హాజరైన శ్రీ చిన జీయర్ స్వామి



జ్యోతి నగర్ మార్చ్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ లోని చిలకలయ్య గుడి ఆవరణలో నిర్మిస్తున్న శ్రీ సీతారామ మౌళి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి మంగళవారం రాత్రి శ్రీ ఇమాన్ త్రిదండి చిన్న జీయర్ స్వామి హాజరయ్యారు. ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ వద్ద ఆయనకు ఘన స్వాగతం లభించింది. వికాస తరంగిణి సభ్యులు వందలాదిమంది భక్తులు ఆయనకు మంగళ హారతులతో స్వాగతం పలికారు. మంగళ వాయిద్యాల మధ్య ఆయనను ఆలయానికి తోడుకొని పోయారు. సోమవారం నుంచి చిలుకలయ్య గుడి ఆవరణలో కొత్తగా నిర్మించిన సీతారామా ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. బుధవారం చిన్న జీయర్ స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొంటారు. తెలుగు జీయర్ స్వామికి స్వాగతం సత్కారాలు పలికిన వారిలో నడిపెల్లి రామ్మోహన్ రావు సాగర్ రావు కిషన్ రావు సత్యనారాయణ రావు శ్రీపతిరావు చెట్యాల రామారావు తదితరులు పాల్గొన్నారు

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



నల్గొండ /అడవిదేవులపల్లి/ మార్చి 26/ అక్షరం టౌన్ న్యూస్ :

అడవిదేవులపల్లి మండలం హాము తండాకు చెందిన కుర్ర లచ్చు నీలా దంపతుల కుమార్తె పుష్పలత రమేష్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆశీర్వదించారు అనంతరం ఉల్సాయిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు రమావత్ బాలు నాయక్, బండి నాగేశ్వరరావు గోపగాని హనుమంతు, కుర్ర హెూము నాయక్ నాగు నాయక్,, కుర్ర అశోక్ నాయక్,మునుకూరి,నారాయణ,పసుపులేటి అజయ్,సతీష్ రెడ్డి,మోతిలాల్, ముసలయ్య,కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గంగారం లో బిఆర్ఎస్ పార్టీ నాయకుల పర్యటన



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మార్చి 26(అక్షరం న్యూస్) మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం లో కోమాట్లగూడెం దుబ్బగూడెం గ్రామం లో బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు ఇటీవల అనారోగ్యం తో చనిపోయారు వారి కుటుంబలును బుధవారం రోజు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత మరియు ములుగు జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నియోజకవర్గం ఇంచార్జ్ బడే నాగజ్యోతి చనిపోయాన వారి కుటుంబాలను పరమశిస్తారు కావున గంగారం మండలం లోని బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నాయకులు అందరు పాల్గొనాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఈర్ప సూరయ్య తెలిపారు.

# జర్నలిస్టులకు న్యాయం చేస్తా...

**హామీ ఇచ్చిన రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి**

**టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆధ్వర్యంలో**

**రూరల్ ఏసీపీని కలిసిన జర్నలిస్టు ప్రతినిధుల బృందం..**



ఖమ్మం /తల్లాడ మార్చి 26 (అక్షరంన్యూస్)

కారేపల్లి బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలకు గైరాజరవుతున్న నేపథ్యంలో

పలు పత్రికలలో వార్తలు రావడం జరిగింది. ఇట్టి విషయమై ఈనెల 18న అదే కారేపల్లి పాఠశాలలో డిప్యూటేషన్ పై పనిచేస్తున్న ఉపాధ్యాయుడు చేత ఇరువురి విలేకరులపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఇట్టి విషయాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి జర్నలిస్టులకు న్యాయం చేయాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టు ప్రతినిధుల బృందం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డిని మంగళవారం కలిశారు. అందుకు స్పందించిన రూరల్ ఏసిపి మరోమారు విచారణ చేసి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ఉపేందర్, భాస్కర్, మందుల ఉపేందర్, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష, కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, సాయి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, జిల్లా నాయకులు రోసిరెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# బడే మియాన్ చోటే మియాన్‌లో పృథ్విరాజు కీలక పాత్ర

మార్చి26 (అక్షరంన్యూస్)

:బాలీవుడ్ నుంచి యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్ 'బడే మియాన్ చోటే మియాన్' . అక్షయ్‌కుమార్ , టైగర్ ష్రాఫ్ హీరోలుగా నటిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ హీరో పృథ్విరాజు సుకుమారన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో మానుషి ఛిల్లార్, అలయ ఎఫ్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ మూవీని ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ఇప్పటికే షేర్ చేసిన మూవీ పోస్టర్‌లు, గ్లింప్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. తాజాగా బడే మియాన్ చోట మియాన్ ట్రైలర్‌ను లాంఛ్ చేశారు మేకర్స్. ట్రైలర్ స్టన్నింగ్ యాక్షన్ సీక్వెన్స్‌తో సాగుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. అబుదాబిలోని డెడ్ సీ బీచ్‌లో సాంగ్ షూట్ చేస్తున్న వీడియో ఒకటి ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో అక్షయ్‌కుమార్, టైగర్‌ష్రాఫ్ ఈ వేసవికి పక్కా వినోదాన్ని అందించబోతున్నట్టు ఫొటోలు, విజువల్స్‌తో అర్థమవుతోంది.బడే మియాన్ చోటే మియాన్‌కు సెన్సార్ బోర్డు (సీబీఎఫ్‌సీ) యూఏ సర్టిఫికెట్‌ను జారీ చేసింది. ఇప్పటికే ఈ మూవీ లాంఛ్ చేసిన స్పెషల్ పోస్టర్లు, అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్ ఆర్మీ గెటప్‌లో యాక్షన్ మోడ్‌లో ఉన్న ఫోటోలు నెట్టింట తెగ హల్ చల్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని పూజా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఆజ్ ఫిలింస్ సంస్థలు సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఈ మూవీని హిందీతోపాటు అన్ని దక్షిణాది భాషల్లో రిలీజ్ చేయాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు.

# లడక్ ఉద్యమంలో త్రీ ఇడీయట్స్ పాత్రదారి

మార్చి26 :(అక్షరంన్యూస్)

:సోనమ్ వాంగ్‌చుక్ ఈ పేరు వింటే ఎవరు గుర్తుపట్టకపోవొచ్చు కానీ.. త్రీ ఇడియట్స్ మూవీలో ఫున్సుఖ్ వాంగ్‌డు అంటూ ఇట్టే గుర్తుపడతారు. త్రీ ఇడియట్స్ మూవీలో ఆమిర్ ఖాన్ పోషించిన ఫున్సుక్ వాంగ్‌డు పాత్ర ఆయనదే. భారతదేశం గర్వించదగ్గ ఇంజినీర్, శాస్త్రవేత్త ఇతడు.. తాజాగా ఈయన లధక్ రక్షణ గురించి ÷-లక్రైమేట్ ఫాస్ట్ అనే ఉద్యమం చేస్తున్న విషయం తెలిసిందే. కాసేపు ఉంటే చాలు ప్రాణాలు పోతాయేమో అనేంత గడ్డ కట్టుకుపోయే చలిలో గత 21 రోజుల నుంచి సేవ్ లధక్ అంటూ ఉద్యమం చేస్తున్నాడు.కేంద్రపాలిత ప్రాంతమైన లడఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించాలంటూ అక్కడి ప్రజలు కేంద్రంపై కలిసికట్టుగా పోరాడుతున్నారు. లడఖ్‌కు రాష్ట్ర హోదాతో పాటు మరో నాలుగు డిమాండ్‌లను నెరవేర్చలంటూ కార్గిల్ డెమోక్రటిక్ అలయన్స్ నిరాహార దీక్ష చేపట్టింది. ఇందులో భాగంగా లడఖ్‌కు చెందిన ప్రముఖ విద్యవేత్త, పర్యావరణ ఉద్యమకారుడు, రామన్ మొగసాసే అవార్డు గ్రహీత సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్షలో పాల్గొంటున్నాడు. అయితే సోనమ్ చేస్తున్న దీక్ష నేటికి 21 రోజులు పూర్తికావడంతో ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ అతడికి మద్దతు తెలిపాడు.'ఈరోజు నా పుట్టినరోజు.. 'ఈ సందర్భంగా.. ÷-లక్రైమేట్ ఉద్యమంలో భాగంగా మన దేశం.. మన పర్యావరణం, మన భవిష్యత్తు కోసం పోరాడుతున్న లడఖ్ ప్రజలు సోనమ్ వాంగ్‌చుక్ (÷ూనీనిజీప చిజీనిణఇ౯రబీ)లకు నా పూర్తి మద్దతు తెలుపుతున్నాను. మనంమందరం లధక్ ప్రజల కోసం అండగా నిలుద్దాం.' అంటూ రాసుకోచ్చాడు.

# థగ్ లైఫ్ చేరిన శింబు

మార్చి26((అక్షరంన్యూస్)

కమల్ హాసన్ నటిస్తున్న సినిమాల్లో ఒకటి 'థగ్ లైఫ్' . మణిరత్నం దర్శకత్వం ఐఊ234 ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఐశ్వర్యలక్ష్మి, గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, త్రిష, జయం రవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా మరో స్టార్ యాక్టర్ ఈ ప్రాజెక్టులో భాగమయ్యాడు. స్టార్ హీరో శింబును మేకర్స్ థగ్ లైఫ్ టీంలోకి స్వాగతం పలికారు.ఈ మూవీ నుంచి మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ తప్పుకున్నాడని తెలిసిందే. దుల్కర్ స్థానంలో శింబును రీప్లేస్ చేసినట్టు సమాచారం. శింబు పోర్షన్లు ఏప్రిల్ నుంచి షూట్ చేయనుండగా.. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతుందని ఇన్‌సైడ్ టాక్. ÷ఖీ48 మరింత ఆలస్యం కానుందట. తాజా టాక్ ప్రకారం 2024 సెకండాఫ్‌లో షురూ అవనుంది. ఈలోగా శింబు థగ్ లైఫ్‌ను పూర్తి చేయనున్నాడని తెలుస్తోంది.థగ్ లైఫ్ టీంతో మేకర్స్ డిజైన్ చేసిన వీడియో ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# శర్వానంద్ దూకుడు

మార్చి26 అక్షరంన్యూస్)

టాలీవుడ్‌లో ఉన్న మోస్ట్ ప్రామిసింగ్ యాక్టర్ శర్వానంద్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. శర్వానంద్ చేతిలో ప్రస్తుతం మూడు తెలుగు సినిమాలున్నాయి. వీటిలో ఒకటి శ్రీరామ్ ఆదిత్య చేస్తున్న మనమే

÷ూరజీసలిజీ35గా వస్తున్న ఈ చిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌కు మంచి స్పందన రావడంతో మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్‌ను మొదలుపెట్టేందుకు రెడీ అవుతున్నారు. మంగళవారం ఉదయం 11:34 గంటలకు ఫస్ట్ సింగిల్ లాంఛ్ చేయబోతున్నట్టు ప్రకటించారు.

పాపులర్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కిస్తోండగా.. ఏడిద రాజా అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. మనమే చిత్రానికి ఖుషి ఫేం, మాలీవుడ్ కంపోజర్ హేశమ్ అబ్దుల్ వహబ్ సంగీతం అందిస్తుండటంలో అంచనాలు భారీగానే నెలకొన్నాయి. ఈ సినిమాకు సంబంధించి ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలపై రాబోయే రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్. కథానుగుణంగా ఈ చిత్రాన్ని లండన్, హైదరాబాద్‌లో సినిమాను షూట్ చేశారని ఇన్‌సైడ్ టాక్.శర్వానంద్ ÷ూరజీసలిజీ 36 మూవీ పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైన విషయం తెలిసిందే. అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. అంటూ క్యాప్షన్ ఇచ్చారు.మరోవైపు గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్ధంగా ఉండండి.. అంటూ శర్వానంద్ షేర్ చేసిన లుక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. శర్వానంద్ మరోవైపు సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వంలో ÷ూరజీసలిజీ 37 చిత్రాన్ని చేస్తున్నాడు. ప్రేమ, నవ్వుల కలయికను ఇదివరకెన్నడూ లేని విధంగా సెలబ్రేట్ చేసుకునేందుకు రెడీగా ఉండండి. అద్భుతమైన ఫన్ రైడ్.. అంటూ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సరికొత్త న్యూస్‌ను అందరితో పంచుకుంది. తాజా లుక్ నెట్టింట వైరల్ అవుతోంది.

# చుక్కలను తాకుతున్న విద్యుత్ డిమాండ్

హైదరాబాద్, మార్చి 26అక్షరంన్యూస్)

తెలంగాణలో విద్యుత్ అవసరం అనూహ్యంగా పెరుగుతోంది. వేసవి కారణంగా ఇళ్లలో కరెంట్ వినియోగం పెరిగింది. అలాగే యాసంగి పంటలు సాగులో ఉన్నందున కూడా విద్యుత్ వాడకం అధికంగా ఉంది. 24 గంటలు కరెంట్ సరఫరా కోసం రోజుకు రూ.40 కోట్లు వెచ్చించి తెలంగాణ డిస్కంలు అదనంగా భారత ఇంధన ఎక్స్ఛేంజ్(ఐఈఎక్స్)లో కరెంటును కొంటున్నాయి. ఒక్కోరోజు 8 కోట్ల యూనిట్లు అదనంగా కొంటేనే నిరంతర సరఫరా సాధ్యమవుతోంది. తెలంగాణలో గతంలో ఎన్నడూ లేని రీతిలో ఈ నెలలో ఆరు రోజులు 30 కోట్ల యూనిట్లకుపైగా వినియోగం నమోదవడం సరికొత్త రికార్డు. గతంలో అత్యధిక వినియోగం 2023 మార్చిలో 29.7 కోట్ల యూనిట్లుంటే ఈ ఏడాది మార్చి 7, 8, 12, 13, 14, 15 తేదీల్లో రోజుకు 30 కోట్ల యూనిట్లకుపైగా కరెంటు వినియోగమైంది. రాష్ట్ర చరిత్రలో అత్యధిక వినియోగం ఈ నెల 14న 30.85 కోట్ల యూనిట్లుగా నమోదైంది. వాతావరణం చల్లబడటంతో గత రెండు రోజుల నుంచి కొద్దిగా వినియోగం తగ్గడంతో డిస్కంలు ఊపిరిపీల్చుకున్నాయి. కానీ, మరో నెలరోజులు భారీ వినియోగం ఉంటుందని సరఫరాకు ఏర్పాట్లు చేస్తున్నాయి. యాసంగి పంటలు ఏప్రిల్ చివరిదాకా సాగులో ఉంటాయి. వాటి



కోతలయ్యే దాకా అధిక వినియోగం ఉంటుందని విద్యుత్ ఇంజినీర్లు చెప్పారు. వినియోగం ఎంత పెరిగినా ఎక్కడా కోతల్లేకుండా సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలివ్వడంతో డిస్కంలు అందుకు అనుగుణంగా ఐఈఎక్స్‌లో భారీగా కొంటున్నాయి. మరోవైపు దేశవ్యాప్తంగా ఫిబ్రవరిలో 12,779 కోట్ల యూనిట్ల కరెంటు వినియోగమైందని.. 8 శాతం డిమాండ్ అదనంగా పెరిగిందని కేంద్ర విద్యుత్ శాఖ తెలిపింది. ప్రస్తుత సంవత్సరం(2023-24)లో ఇంకా ఈ నెల మిగిలి ఉండగానే ఫిబ్రవరి ఆఖరు నాటికే మొత్తం విద్యుత్ వినియోగంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలతో పోల్చి చూస్తే తెలంగాణ 8వ స్థానంలో ఉందని కేంద్ర విద్యుత్ మండలి(సీఈఏ) తాజా నివేదికలో వెల్లడించింది. అత్యధికంగా మహారాష్ట్ర 1,88,164 మిలియన్ యూనిట్లతో అగ్రస్థానంలో ఉండగా ఆ తర్వాత ఉత్తర్‌ప్రదేశ్ 1,37,758, గుజరాత్ 1,33,194, తమిళనాడు 1,13,816, రాజస్థాన్ 97,883, మధ్యప్రదేశ్ 90,819, కర్ణాటక 84,186, తెలంగాణ 76,091, ఏపీ 73,458 మిలియన్ యూనిట్లు వినియోగించాయి.

# అడుగంటిన జలాశయాలు

హైదరాబాద్, మార్చి 26అక్షరంన్యూస్)

మార్చి మాసం లోనే తెలంగాణలో ఉష్ణోగ్రతలు మండు వేసవిని తలపిస్తున్నాయి. సెగల ధాటికి ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు వేగంగా తరిగిపోతు న్నాయి. ఉన్న కొద్దిపాటి నీటిపై వేసవి అవసరాల దృష్టా పొదుపు చర్యలు తీసుకుంటుంటే ..మరోవైపు సెగలు చిమ్ముతున్న ఉష్ణోగ్రతల ధాటికి రిజర్వాయర్లలో నీటి అవిరి శాతం పెరుగుతూ వస్తోంది. తెలుగు రాష్ట్రాలకు జీవనాడులుగా ఉన్న కృష్ణా, గోదావరి ,పెన్నా నదుల పరివాహకంగా ఉన్న 14 ప్రధాన జలాశయాల్లో నీటి నిలువలు రోజురోజుకు తరిగిపోతున్నాయి. ఈ జలాశయాల్లో గరిష్ట స్థాయి నీటినిలువల్లో 70శాతం పైగా ఖాళీ అయ్యాయి. వీటిలో పూర్తి స్థాయి నీటినిలువ సామర్థం 963 టీఎంసీలు కాగా, ప్రస్తుతం వీటిలో నీటినిలువ 295టిఎంసీలకు పడిపోయింది.గత ఏడాది వేసవిలో ఈ సమయానికి ఈ జలాశయాల్లో 511టిఎంసీల నీరు నిలువ ఉండేది. గత ఏడాదితో పోలిస్తే వీటిలో నీటినిలువలు 216టిఎంసీలు తక్కువగా ఉన్నాయి. కృష్ణానది పరివాహకంగా ప్రధాన ప్రాజెక్టుల పరిస్థితి ఊస్సూరుమనిపిస్తోంది. రాష్ట్ర ముఖద్వారాంలో ఉన్న జూరాల జలాశయం రోజురోజుకు అడుగంటుతోంది. ఈ జలాశయంలో గరిష్టస్థాయి 9.66టిఎంసీలకు గాను ప్రస్తుతం 3.48టిఎంసీల నీరు నిలువ ఉంది. శ్రీశైలం జలాశయం మరింతగా అడుగంటిపోయింది. 215టీఎంసీల పూర్తి స్థాయి నీటినిల్వ సామర్థం ఉన్న ఈ జలాశయంలో నీటినిలువ 34టిఎంసీలకు తరిగిపోయింది. నీటిమట్టం కూడా 810అడుగుల డెడ్ స్టోరేజికి చేరుకుంది. గత ఏడాది ఈ జలాశయంలో నీటినిలువ ఈ సమయానికి 821అడుగుల వద్ద 41టిఎంసీల నీరు నిలువ ఉండేది. గత ఏడాదితో పోలిస్తే ఏడు టీఎంసీలు తక్కువగాఉంది. జలాశయంలో 179టీఎంసీల ఖాళీ ఏర్పడింది. దిగువన నాగార్జునసాగర్‌లో నీటిమట్టం మరింత వేగంగా తరిగి



పోతోంది. సాగర్ జలాశయం విస్తరణ పరిధి అధికంగా ఉండటంతో ఎండల తీవ్రతకు నీటి అవిరి శాతం పెరుగూతూ వస్తోంది. జలాశయంలో 312టీఎంసీల గరిష్ట నీటినిలువ సామర్థానికిగాను ప్రస్తుతం ఇందులో 139టిఎంసీల నీరు నిలువ ఉంది.నీటిమట్టం 513అడుగులకు చేరింది. మరో మూడు అడుగులు ఖాళీ అయితే ఇక సాగర్ జలాశయంలో నీటినిల్వ డెడ్‌స్టోరేజికి పడిపోనుంది. గత ఏడాది ఇందులో ఈ సమయానికి 191టిఎంసీల నీరు నిలువ ఉండేది. ఈ సారి 52టిఎంసీల నీరు తక్కువగా ఉంది. జలాశయం 172టీఎంసీల మేరకు ఖాళీ ఏర్పడింది. దిగువన ఉన్న పులిచింతల జలాశయాన్నికూడా ఎడా పెడా తోడేశారు. ఇందులో నీటినిల్వ 4.70టిఎంసీలకు పడిపోయింది. గరిష్ఠస్థాయి 45టిఎంసీల నిల్వ సామర్థం ఉన్న ఈ జలాశయంలో గత ఏడాది ఈ

సమయానికి 42టిఎంసీల నీరు నిలువ ఉండేది. ప్రకాశం బ్యారేజి కింద ఏపిలో అవసరాల పేరుతో పులిచింతల నుంచి 40టిఎంసీల నీటిని తోడేశారు.



కృష్ణాకు ప్రధాన ఉపనదిగా ఉన్న తుంగభద్ర నదీ ఇసుక తిన్నెలు తేలి ఎడారిని తలపిస్తోంది. తుంగభద్ర ప్రాజెక్టులో పూర్తి స్థాయి 105టిఎంసీల నిలువ

సమార్ధానికిగాను ప్రస్తుతం ఇందులో 5టిఎంసీలు మాత్రమే ఉన్నాయి. గత ఏడాది ఈ సమయానికి ఇందులో 23టిఎంసీలు నిలువ వుండేవి. ఈ ఏడాది మొత్తంగా తుంగభద్ర నదిద్వారా తెలుగు రాష్ట్రాలకు 20టిఎంసీలకు మించి దక్కలేదు.

ఇక, గోదావరి నదిపరివాహకంగా జలాశయాలపై ఈ వేసవిలో మేడిగడ్డ ఎఫెక్ట్ గట్టిగానే పడింది. మేడిగడ్డ నుంచి ప్రాణహిత నదీజలాల ఎత్తిపోత ఆగిపోయవటంతో ఎగువన ఉన్న శ్రీరాంసాగర్ జలాశయంపైన నీటి వత్తిడి పెరిగిపోయింది. దీంతో శ్రీరాం సాగర్ జలాశయం ఇప్పటికే 80శాతం ఖాళీ అయిపోయింది. 90టీఎంసీల గరిష్ట నీటినిలువ సామర్థం ఉన్న ఈ జలాశయంలో ప్రస్తుతం 17టిఎంసీలు మాత్రమే మిగిలి ఉన్నాయి. గత ఏడాది ఈ సమయానికి ఇందులో

40టీఎంసీల మేరకు నీరు నిలువ ఉండేది. దిగువన శ్రీపాద ఎల్లంపల్లి జలాశయంలో 20టీఎంసీల గరిష్ట నీటినిలువ సామర్ధానికిగాను ఇందులో 8.72టిఎంసీల నీరు మిగిలివుంది. గత ఏడాది ఎల్లంపల్లిలో 17టిఎంసీల నీరు నిలువ వుండేది. నిజాంసాగర్‌లో 7టిఎంసీలు, సింగూరులో 20,కడెంలో 3, లోయర్‌మానేరులో 7, మిడ్‌మానేరులో12టీఎంసీల నీరు మిగిలివుంది. ఏపిలో ఉన్న వెలుగోడు రిజర్వాయర్‌లో 16టీఎంసీల గరిష్టస్థాయికిగాను 1.50టిఎంసీల నీరు నిలువ ఉంది.పెన్నానది పరివాహకంగా సోమశిలలో కూడా 77టిఎంసీల పూర్తి స్థాయి నీటినిలు సామర్ధానికిగాను 14టిఎంసీల నీరు మిగిలివుంది. గత ఏడా ఈ జలాశయంలో ఈ సమయానికి 58టిఎంసీల నీరు నిలువ ఉండేది. కండలేరులో కూడా 68టిఎంసీల పూర్తి స్థాయి నిలువ సామర్ధానికిగాను 9టిఎంసీలు మాత్రమే మిగిలివుంది. గత ఏడాది ఈ సమయానికి ఇందులో 43టిఎంసీలు నిలువ ఉండేది.

## గడువుకు ముందే ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన ఆర్జీవన్

- అభినందించిన జీఎం చింతల శ్రీనివాస్



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 26/అక్షరం న్యూస్:** అర్.జి.1 ఏరియా లో వార్షిక లక్ష్యం 43 లక్షల 80 వేలు మార్చి 24,2024 నాటికి సాధించినందుకు గాను జీఎం చింతల శ్రీనివాస్ అధికారులకు,యూనియన్ నాయకులకు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ఎన్.బలరాం ఐఆర్ఎస్ అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో సమిష్టి కృషితో రక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు.

## మహిళల భద్రతే షీ టీం లక్ష్యం



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-26(అక్షరం న్యూస్):** మహిళల భద్రతే షీ టీం లక్ష్యమని షీ టీం ఏ ఎస్ ఐ ప్రమీల అన్నారు.ముస్తాబాద్ మండల కేంద్రం లోని స్థానిక నవ జ్యోతి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా షీటీమ్స్ ని సంప్రదించవచ్చని తెలిపారు.జిల్లాలో విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు.కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులకు తెలుపాలని అన్నారు మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని,వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు విద్యార్థినిలు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్న ఎవరైనా ఇవ్విటీజింగ్ పాల్పడితే.నేరుగా 8712656425 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీం ఏ ఎస్ ఐ ప్రమీల, ప్రియాంక, రమాదేవి,పాఠశాల కరస్పాండెంట్ కేజె ప్రకాష్ ఉపాధ్యాయనీలు స్రవంతి, సునీత,లత,మాధవి. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## "ప్రభ బండ్ల"ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

- వీధులన్నీ గులాబీమయం
- జాతీయ రహదారిపై బారులుతీరిన గులాబీ ప్రభ బండ్లు
- భారీగా తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు







**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ మార్చి 26 అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన లి"శ్రీ కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి"లి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా నేడు నర్సంపేట నియోజకవర్గం, దుగ్గొండి మండలం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభ బండ్లను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. దీంతో నర్సంపేట-వరంగల్ జాతీయ రహదారి మొత్తం గులాబీ ప్రభ బండ్లతో బారులుతీరి, పార్టీ శ్రేణులతో, అభిమానుల కేరింతలతో సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ యూత్ కన్వీనర్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ఎంపిటిసిలు, పిఏసిఎస్ ఛైర్మన్లు, తాజా మాజీ సర్పంచ్ లు, క్లస్టర్ భాద్యులు, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ భాద్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## కారు దిగి హస్తం గూటికి చేరిన ఎంపీపీ



**వరంగల్ జిల్లా /సంగెం /మార్చి 26/అక్షరం న్యూస్:** మంగళవారం హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాసంలో సంగెం మండలం,పరకాల పట్టణ పరిధిలోని బీ ఆర్ ఎస్ పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బీ ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో సంగెం మండలం నుండి ఎంపీపీ కందగట్ల కళావతి రైతు బంధు మండల అధ్యక్షులు కందగట్ల నరహరి, సంగెం ఎంపీటీసీలు మెట్టుపల్లి మల్లయ్య, నల్లబెల్లి ఎంపిటిసి కట్ల సుమలత, కుంటపల్లి మాజీ సర్పంచ్ కావటి వెంకటయ్య, తిమ్మాపురం మాజీ సర్పంచ్ మాధినేని రాంరెడ్డి,గవిచర్ల మాజీ సర్పంచ్ పతిపాక రమేశ్, మాజీ వైస్ ఎంపీపీ కాగితాల జయలక్ష్మి జగన్నాథ చారి, సంగెం మాజీ సర్పంచ్ రాయపురం మల్లికాంబ ఎల్లయ్య, కుంటపల్లి మాజీ సర్పంచ్ రౌతు నాగయ్య, సంగెం పిఎసిఎస్ డైరెక్టర్ గోపతిరాజు, గొల్లపల్లి గ్రామ సీనియర్ నాయకులు కన్నెబోయిన రాజు యాదవ్, మొండ్రాయి గ్రామ సీనియర్ నాయకులు గుర్రం సాంబయ్య, కాపుల కనపర్తి గ్రామ సీనియర్ నాయకులు ఆరూరి రమేశ్ తోపాటు, ఉపసర్పంచులు వార్డు మెంబర్లు ఆ పార్టీ నేతలు సుమారు 500 మంది బీ ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. అలాగే పరకాల పట్టణం నుండి మాజీ పిఎసిఎస్ బండి శ్రీధర్, మాజీ కౌన్సిలర్ బండారి కృష్ణ తోపాటు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ములుగురి బిక్షపతితో పాటు ఆయా మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నేతలు చోళ్ళేటి మాధవరావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# "కళలు కనుమరుగు కాకుండా"..

- నాటక రంగస్థల వృద్ధ కళాకారులకు ఘన సన్మానం...!
- ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా రంగస్థల జిల్లా కళాకారుల సమావేశం



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చ్ - 26 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నృత్య కళానికేతన్ సేవాసంస్థ,జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య ప్రధాన కార్యాలయం నందు సమావేశమును సమాఖ్య జిల్లా అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశమునకు జిల్లా ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య స్వాగత వచనములు పలుకగా ముఖ్య అతిథులుగా సమాఖ్య న్యాయ సలహాదారులు నేరేళ్ల తిరుమల గౌడ్ సమాఖ్య సలహాదారులు కళా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు కళాతపస్వి యెల్ల పోశెట్టి సమాఖ్య గౌరవాధ్యక్షులు బొడ్డు రాములు అతిథులుగా మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది అనంతరం కళాకారులు రంగస్థల కళా కారులు వారి గత స్మృతుల ను తలచుకుంటు నాటక పద్యాలను గేయాలను ఆలపించారు. 13 మండలాల నుండి ప్రతి మండలంలోని ఒక్కొక్క రంగస్థల వృద్ధాకళాకారులను మొత్తం 13 మంది కళాకారులను ఘనంగా సన్మానించనైనది.

అనంతరం కళా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ ప్రపంచ రంగస్థల దినోత్సవమును పురస్కరించుకొని 13 మంది వృద్ధ కళాకారులను సీనియర్లను ఎంపిక చేసి ఘనంగా సన్మానించడం జరిగినదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వృద్ధ కళాకారులందరికి వెంటనే వృద్ధాప్య పింఛన్లను మంజూరీ చేసి కళాకారుల కుటుంబాలను ఆదుకోవాలని కోరనైనది అలాగే రంగస్థల కళలు కనుమరుగు కాకుండా కాపాడవలసిందిగా చూడాలని సమావేశము లో పాల్గొన్న కళాకారులు ముక్తకంఠంతో కోరారు.

**సన్మాన గ్రహీతలు..**

1) కైర లక్ష్మయ్య పాత్ర-వీరబాహు డు గ్రా౹౹ నూకలమర్రి వేములవాడ రూరల్ మండలం

2)పిట్ల రాములు పాత్ర- యమధర్మరాజు గ్రా౹౹ మల్యాల చందుర్తి మండలం

3)బడుగు నరసయ్య పాత్ర- ఎరుకల సింగాడు గ్రా౹౹ మామిడిపల్లి కోనరావుపేట మండలం

4)కదిరే చంద్ర గౌడ్ పాత్ర- చంద్రమతి గ్రా౹౹దుమాల ఎల్లారెడ్డిపేట మండలం

5)బీరవేణి బాలయ్య పాత్ర- దశరథుడు గ్రా౹౹ చంద్రంపేట సిరిసిల్ల మండలం

6)బిల్ల లక్ష్మీనారాయణ పాత్ర-విశారదుడు గ్రా౹౹ బోయినపల్లి బోయినపల్లి మండలం

7)బూత ఎల్లయ్య పాత్ర- చారుమతి గ్రా౹౹ వీర్నపల్లి వీర్నపల్లి మండలం

8) కొమ్మిటి చంద్రయ్య పాత్ర- సముద్రుడు గ్రా౹౹ మండేపల్లి తంగళ్ళపల్లి మండలం

9) మెరుగు ఎల్లా గౌడ్ పాత్ర- అగ్నిదేవుడు గ్రా౹౹ నాంపల్లి వేములవాడ అర్బన్ మండలం

10)బత్తిని తిరుపతి గౌడ్ పాత్ర- మండోదరి గ్రా౹౹ రహికాన్ పేట ఇల్లంతకుంట మండలం

11)పుల్లూరు దేవయ్య పాత్ర- లక్ష్మీదేవి గ్రా౹౹ నాగంపేట గంభీర్రావుపేట మండలం

12)ఒన్నాజీపేట చంద్రయ్య పాత్ర- పెద్దిరాజు గ్రా౹౹ చికోడు ముస్తాబాద్ మండలం

13)గుగ్గిళ్ళ దేవయ్య గౌడ్ పాత్ర- సత్యభామ గ్రా౹౹ రుద్రంగి

వీర్న పల్లి మండల అధ్యక్షులు. ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు కిషన్ గౌడ్ బోయినిపల్లి మండల అధ్యక్షులు మారోజు ఎం లక్ష్మీరాజం ఇల్లంతకుంట మండలం అధ్యక్షులు. రాజే ఎల్లయ్య చందుర్తి మండల అధ్యక్షుడు డి లక్ష్మీరాజం. వేములవాడ మండల అధ్యక్షుడు మానువాడ లక్ష్మీనారాయణ. హనుమాన్ పేట ఎల్లలత. పల్లికొండ గౌతమి. దేశవేని పద్మ. నృత్య కళానికేతన్ గౌరవ అధ్యక్షులు గంగా శ్రీకాంత్. కార్యవర్గ సభ్యులు అన్నారపు హరీష్. నృత్య కళానికేతన్ కార్యవర్గ సభ్యులు గుమ్మడి రాజేశం. మామిళ్ల సత్తయ్య.

దాదాపు 50 మంది కళాకారులు పాల్గొన్నారు.





# గీత వృత్తి రక్షణకై గౌడ గీత కార్మికులు ఏకం కావాలి

- మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ పిలుపు



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ మార్చి 26 అక్షరం న్యూస్:** గౌడ సంఘాలన్నీ గీత వృత్తి రక్షణకై ఏకం ఐనప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణంలో మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పాలకులు తమ ఓట్ల కోసం ఎక్స్ గ్రేషియా, ప్రమాద జీవిత బీమా, సేఫ్టీ మోకులు, మోపేడ్లు ఇస్తామని వాగ్దానాలు చేసి గద్దె నెక్కాక మరచి పోతున్నారన్నారు.రెక్కాడితే డొక్కాడని గీత కార్మికుల తల రాత పాలకుల నిర్లక్ష్యం కారణం గా మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలకు ప్రమాదకరమని తెలిసిన కుటుంబ జీవనం కొరకు కుల వృత్తిని గీత కార్మికులు నిర్వహించిడం జరుగుతుందన్నారు.దీనికి తోడు పాలకుల స్వార్ధం కోసం గ్రామ, గ్రామాన, వీధి, వీధిలో బెల్ట్ షాపులను ప్రోత్సాహించడంతో గీత కార్మికుల పరిస్థితులు దుర్భరంగా మారాయన్నారు.రాజకీయంగా అన్ని పార్టీలలో మన గౌడ కులస్థులు ఉన్నా, ఓట్లేసే యంత్రాలుగా ఉపయోగించు కుంటున్నారని, శాసించే స్థాయిలో అవకాశాలు కల్పించక అణచివేస్తున్నారని ఆరోపించారు.రాజకీయాలకు అతీతంగా గౌడ కులస్థులు, సంఘాలు ఎక మైనప్పుడే పాలకులు భయపడే పరిస్థితి ఏర్పడుదన్నారు. ఇప్పటికైనా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం సేఫ్టీ మోకులు, మొపెడులు వెంటనే గీత కార్మికులకు అందించాలని, ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియా, హాస్పిటల్ ఖర్చులు మంజూరు చేయాలని, గీత కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించి నిర్వహణ కోసం 5 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ సమావేశం లో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి గోడిశాల సదా నందం గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి నాంపల్లి వెంకట్ గౌడ్, మండల నాయకులు గంప రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలు పార్లమెంట్ ఎన్నికల్లో ఆస్థిత్వాన్ని చాటాలి

- "తుడుందెబ్బ" పిలుపు



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మార్చి/ 26:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం ను భూర్జవ రాజకీయ పార్టీలు అతి తక్కువగా ఓటు బ్యాంక్ ఉండ బడిన లంబాడా సామాజిక వర్గానికి దార దత్తం చేసి ఈ పార్లమెంట్ పరిధిలో ఘననీయంగా ఓటు బ్యాంక్ కల్గిగిన ఆదివాసీ సామాజిక వర్గానికి రాజకీయ సమాధి కడుతున్నాయని, భూర్జవ రాజకీయ పార్టీలైన అధికార కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ లు ఆదివాసుల పైన కొనసాగిస్తున్న రాజకీయ కుట్రలను ఆదివాసీ ఓటరులు గమనించి ఈ పార్టీలకు మహబూబాబాద్ పార్లమెంట్ స్థానంలో తగిన గుణపాఠం చెప్పాలని తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి పిలుపునిచ్చారు ఈ రోజు కొత్తగూడ మండల కేంద్రంలో ని గ్రామపంచాయతీ ఆవరణలో ముఖ్య నాయకుల సమావేశం లో మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎంపీ ఎన్నికల్లో తుడుందెబ్బ ఆధ్వర్యంలో మహబూబాబాద్ ఎంపీ స్థానంలో విద్యా వంతుడు తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా, మైపతి అరుణ్ కుమార్ ను ఇండిపెండెంట్ గా బరిలో నిలుపుతున్నామని ఆదివాసీలని కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలకు బలి చేస్తూ అన్నీ రంగాల్లో వెనుకబాటుకు గురి చేస్తున్న దోపిడీ భూర్జవ పెట్టుబడి దారి రాజకీయ పార్టీలను ఆదివాసీల ప్రాంతం నుండి తమ ఓటు ద్వారా తరిమి కొట్టి ఆదివాసీలను రాజకీయంగా విముక్తి చేయాలనీ అదే విధంగా మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం దొడ్డి దారిన యస్ టి రిజర్వేషన్ అయిందని గతంలో భద్రాచలం యస్ టి ఎంపీ స్థానం ఉండేదనీ అప్పుడు ఆదివాసీలు మాత్రమే ఈ స్థానంలో ఉంటూ అదివాసుల సమస్య ల పై పార్లమెంట్ లో మాట్లాడే అవకాశం ఉండేది అని అడ్డ దారిలో రాజకీయ కుట్రలో భాగంగా మహబూబాబాద్ ను ఎంపీ స్థానం చేయడం వల్ల ఆదివాసీలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబాటుకు గురైనరాని రానున్న ఎన్ని కల్లో తుడుందెబ్బ అభ్యర్థి గెల్పించుకొని రాబోయే రోజుల్లో జరగనున్న డీ లిమిటేషన్ లో భద్రాచలం కేంద్రంగా ఎంపీ స్థానం గా ఏర్పాటు చేసేందుకు పోరాడుతామణి ఈ ఎన్నికల్లో ఆదివాసీల కు మహబూబాబాద్ పార్లమెంట్ సీటు ఏ పార్టీ కూడ కేటాయంచకుండా అడవి బిడ్డల మనోభావాలను దెబ్బ తీసిన భూర్జవ రాజకీయ పార్టీల కు ఆదివాసీలు తగిన బుద్ధి చెప్పాలని ప్రథమంగా ఆదివాసీలకు జరుగుతున్న నష్టం పట్ల యువత ఆలోచన చేసి తుడుం దెబ్బ ఉద్యమం లో కలసివచ్చి ఆదివాసీ గూడెలలో పర్యటిస్తూ జాతి ప్రజలను చైతన్య పరచి తుడుందెబ్బ అభ్యర్థి ని గెల్పించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో కుంజ నర్సింగరావు, కుంజ క్రిష్ణ,సిద్దబోయిన లక్ష్మీ నారాయణ, మధుకర్, నగేష్ లు పాల్గొన్నారు.

# 5 రోజుల ముందే ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన ఎన్టిపిసి రామగుండం

జ్యోతి నగర్ మార్చి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ 2600 మెగావాట్ల రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ 2023-2024 వార్షిక విద్యుత్పత్తి లక్ష్యాన్ని ఐదు రోజుల ముందే సాధించింది. మంగళవారం ఉదయం నాటికి 16, 465 మిలియన్ యూనిట్ల విదిత్పత్తి లక్ష్యాన్ని చేరుకున్నది. సుమారు 74 శాతం పిఎల్ఎఫ్తో ఈ లక్ష్యాన్ని చేరుకోవడం విశేషం. బొగ్గు ఆధారీత ఎన్టిపిసి విద్యుత్ థర్మల్ ప్లాంట్లలో రామగుండం ఎన్టిపిసి సరికొత్త రికార్డు సృష్టించింది. అనేక సాంకేతిక అవాంతరాలు ఎదురైనప్పటికీ లక్ష్యసాధనలో ఎన్టిపిసి ఉద్యోగులు అధికారులు వార్షిక లక్ష్యాన్ని సునాయాసంగా చేరుకున్నారు. ఈ ఏడాది అన్ని యూనిట్ల వార్షిక మరమ్మతులు కూడా షెడ్యూల్ ప్రకారం పూర్తయ్యాయి. అప్పుడప్పుడు పవర్ డిమాండ్ తగ్గిపోయిన నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడం విశేషం. రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు ఆధ్వర్యంలో అన్ని యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి సక్రమంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నారు. ఎన్టిపిసి రామగుండం టార్గెట్ రీచ్ కావడంతో ఉద్యోగులు అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా లైసెన్సు కలిగిన తుపాకులు సరెండర్ చేయాలి

**- పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ మార్చి 26/అక్షరం న్యూస్:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని లైసెన్సు కలిగిన తుపాకులను వెంటనే సరెండర్ చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, ఆదేశాలు జారీచేశారు.పార్లమెంట్ ఎన్నికకు షెడ్యూలు విడుదలైన నేపథ్యంలో పోలీసుశాఖ ఈ మేరకు చర్యలు చేపట్టింది.ఆయుధాల చట్టం1959 సెక్షన్ 21 ప్రకారం.. కమిషనరేట్ పరిధిలో నివసిస్తూ,లైసెన్సు తుపాకులు కలిగి ఉన్నవారంతా సమీపంలోని పోలీసుస్టేషన్‌లో డిపాజిట్ చేయాలి.ఎన్నికల నేపథ్యం లో శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా,ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సందర్భంగా ముందస్తుగా ఆయుధాలు డిపాజిట్ చేయాలి.అలా చేయని వారిపై కేసులు పెట్టేందుకు వెనకాడమని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో సీపీ తెలిపారు.డిపాజిట్ చేసిన ఆయుధాల ను ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం తిరిగి తేదీ: 07-06-2024 రోజున తీసుకోవచ్చని సూచించారు. ఈ విషయంలో జాతీయ బ్యాంకులు,ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే భద్రతా సిబ్బంది,గార్డు డ్యూటీలో ఉన్నవారికి మినహాయింపు ఉంటుందని తెలిపారు.

## కుంజ రాము 19వ వర్ధంతి వేడుకలు

**- కుంజ సూర్య - కుసుమాంజలి**



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మార్చి 26(అక్షరం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కొత్త గూడ మండలం లోని ఏ ఎల్ టి వ్యవస్థాపక కార్యదర్శి స్వర్గీయ కుంజ రాము వారి 19వ వర్ధంతి వేడుకలు మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండలం మోకాలపల్లిలో వారి కుమారుడు కుంజ సూర్య - కుసుమాంజలి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడును తేదీ మార్చి 27, 2024 బుధవారం ఉదయం 11,30 ని,, లకు తధానంతరం వర్ధంతి సభ నిర్వహించబడును ఇట్టి కార్యక్రమానికి గౌరవ ముఖ్యఅతిథి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి డాక్టర్ అనసూయ సీతక్క పాల్గొంటారు . కావున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు , గ్రామ కమిటీ అధ్యక్షుడు, బూత్ కమిటీ అధ్యక్షులు, కిసాన్ సెల్ విభాగం, మహిళా నాయకురాలు, విద్యార్థి విభాగం నాయకులు, సోషల్ మీడియా విభాగం, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, ఆదివాసి సంఘాల నాయకులు, తుడుం దెబ్బ నాయకులు, ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు, పత్రికా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు ఇట్టి కార్యక్రమంలో అందరూ పాల్గొని రామన్నకు నివాళు లర్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో గ్రామ పెద్ద ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రభ బండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి,మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్ /మార్చి 26 అక్షరం న్యూస్:** ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు నర్సంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నుండి ఏర్పాటు చేసిన ప్రభ బండ్లను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, మండల పార్టీ నాయకులు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిఐజి సుభాషిణి...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చ్ - 26 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని వరంగల్ స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ డిఐజి సుభాషిణి మంగళవారం తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డు రూమును, కంప్యూటర్ విభాగాన్ని, పలు రికార్డులను పరిశీలించారు. రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి వచ్చిన ప్రజలతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉంటే సబ్ రిజిస్టర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని, వార్షిక తనిఖీల్లో భాగంగా కార్యాలయాన్ని తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. ఆమె వెంట సబ్ రిజిస్టర్ చెర్ల సురేంద్రబాబు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## 3 నెలల హుండీ ఆదాయం రూ.2,21,877



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చి - 26 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అగ్రహారం జోడి హనుమాన్ ఆలయం లో 3నెలల హుండీ లెక్కింపు జరిగినది ఇట్టి హుండీలు విప్పి లెక్కించగా ఆలయానికి వచ్చిన ఆదాయం రూపాయలు 2,21,877రూ,, లు వచ్చినవి ...ఇట్టి హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశీయ ధర్మకర్త గౌరిశెట్టి మహేందర్, ఆలయ మాజీ ధర్మకర్త చేపూరి నాగరాజు, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎండపల్లి మారుతి, హుండీ పరిశీలకులు నాగారపు శ్రీనివాస్ యాదవ్, మరియు ఆలయ అర్చకులు, సిబ్బంది మరియు సత్య సాయి సేవ సమితి(సిరిసిల్ల శాఖ) భక్తులు పాల్గొన్నారు.

# సర్వే నెంబర్ 601/2 లోని భూమిని స్వాధీనం చేసుకోవాలి

**- అస్సైన్డ్ భూమిసర్వే నెంబర్ 601/2లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న పట్టించుకోని రెవెన్యూ అధికారులు**

**- సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్**




**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ మార్చి 26 అక్షరం న్యూస్:** నర్సంపేట పట్టణంలోని కాకతీయ నగర్ శివారులోని సర్వే నెంబర్ 601/2 అసైన్డ్ చేసిన భూమిని ప్రభుత్వం పిఓటి ఆక్ట్ చట్టం ప్రకారం స్వాధీనం చేసుకోవాలని, సిపిఎం నర్సంపేట పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ డిమాండ్ చేశారు. నర్సంపేట తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం రెవెన్యూ ఇన్స్పెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి అనుమకొండ శ్రీధర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అసైన్డ్ భూమినీ రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం వాడుకుంటున్న అసైన్డ్ దారుడు నుండి భూమిని రెవెన్యూ అధికారులు తిరిగి తీసుకోవాలి అన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నర్సంపేట రెవెన్యూ అధికారుల కనుసన్నల్లో ధర్జాగా ప్రభుత్వం భూముల అక్రమణలో చెలరేగిపోయిన భూకబ్జాదారులు .ఈ ప్రభుత్వంలో కూడా అధికారులు అదే సహకారంతో నేటికీ ఆ కబ్జాదారులు పద్ధతిని కొనసాగిస్తున్నారు. భూకబ్జాదారుల పక్షాన నర్సంపేట రెవెన్యూ అధికారులు పనిచేస్తూ ప్రభుత్వ భూములను గాలికి వదిలేస్తున్నారని .ఇది ఎంతలా అంటే రియల్ ఎస్టేట్ వ్యాపార ముఠాలకు అడ్డాలుగా రెవెన్యూ కార్యాలయంని చేసుకొని మరి కబ్జాలకు పాల్పడుతున్నారు. ఈ భూకబ్జా దారుల ఆగడాలకు అడ్డుకట్ట వేసేది ఎవరు లేక ప్రభుత్వ భూములను తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎటువంటి అనుమతులు లేకుండా అమాయక ప్రజలకు ఎక్కువ ధరకు అమ్మకాలు చేస్తూ కోట్లు సంపాదిస్తున్నారు. 601/2 అసైన్డ్ భూమిని ఇప్పటికి అనేక సార్లు అమ్మకానికి పెడుతుంటే సిపిఎం పార్టీ గా అడ్డుకొవడం జరిగింది. అసైన్డ్ భూములను సాగు తప్ప భూమి తో వ్యాపారం చేయకూడదని పి ఓ టీ చట్టం చెప్తుంటే 601/2 అసైన్డ్ భూమిని మాత్రం అమ్మకాలు చేసి అందులో నుండి పైపులు వేసి రోడ్లు తీస్తుంటే రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు, పి ఓ టి చట్టం ప్రకారం స్వాధీనం చేసుకునే అవకాశం ఉన్న అధికారులూ మాత్రం మౌనం గా ఉండటంలో ఆంతర్యం ఏమిటని . పరోక్షంగా భూ కబ్జాదారులకు రెవెన్యూ అధికారులు సహకరిస్తున్నారని అన్నారు ఇప్పటికైనా అధికారులు ప్రజల కోసం పనిచేయాలి తప్ప భూకబ్జాదారుల కు కాదు అనే విషయాన్ని గుర్తించి సర్వే నెంబర్ 601/2 లోని పి ఓ టీ చట్టం ద్వారా భూమిని స్వాధీనం చేసుకొని భవిష్యత్ ప్రభుత్వ అవసరాలకు ఈ భూమి ఉపయోగించాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, కలకోట్ల అనిల్ ఎండి ఫరీదా, వర్ధంతి విజయ బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, బి లక్ష్మి యకలక్ష్మి కొండి మల్లయ్య, నాగరాజు, ఐటిపాముల వెంకన్న తోటకూరి రజిత, తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు భరోసా కల్పించిన తర్వాతనే.. | రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలి

**- అభివృద్ధిపై నగర పౌరులతో, మేధావులతో సమావేశం ఏర్పాటు చేయాలి.**

**- ఆదరాబాదర పనులు మానుకుని చిత్త శుద్ధి తో అభివృద్ధి పనులు చేపట్టాలి.**

**- ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్.**



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ మార్చి 26/ అక్షరం న్యూస్:** రామగుండం అభివృద్ధి పేరుతో గత కొన్ని దశాబ్దాలుగా ఓల్డ్ అశోక్ ఏరియా, చౌరస్తా, హనుమాన్ నగర్, మేదరి బస్తీ ఏరియాలో సింగరేణి కంపెనీ కి చెందిన క్వార్టర్స్ ను ఆనుకొని చిరు వ్యాపారులకు చెందిన షాపులను ఏకపక్షంగా మున్సిపల్ కార్పొరేషన్ వారికి ఎలాంటి భరోసా ఇవ్వకుండా రోడ్డు వెడల్పు లో భాగంగా జేసిబి లతో కూల్చివేత కు పాలుపడడం సరైన విధానం కాదని, ఇది అక్రమమణి, వెంటనే చిరు వ్యాపారులకు భరోసా ఇచ్చిన తర్వాత నే రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఓసిపి 5 పేరుతో జిడికె 5 ఇంక్లైన్ ను మూసి వేసి సమీప ప్రభావిత ప్రాంతాలైన 5.ఇంక్లయిన్ ఏరియా, విఠల్ నగర్, పరుశురాం నగర్ లలో ఉన్న ప్రజలకు అనేక హామీలిచ్చి వాటిని అమలు చేయలేదని ఆయన అన్నారు . ఓసిపి 5 వల్ల ఇప్పటికీ గోదావరిఖని ప్రాంత నగర ప్రజలు నిత్యం దుమ్ము, ధూళి తో రోగాల పాలవుతున్నారని, దాంతో పాటు బ్లాస్టింగ్ లతో ఇండ్లు బీటలు పడటం జరుగుతుందని ఆయన తెలిపారు. గత ఎమ్మెల్యే చందర్ ఓసిపి రాకుండా అడ్డుకుంటానని చెప్పి ప్రజలకు రోగాలు అంటబెట్టాడని ఆయన అన్నారు. ప్రస్తుత శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రామగుండం అభివృద్ధి పేరుతో చిరు వ్యాపారులకు చెందిన షాపులను కూలగొట్టిస్తున్నాడని, వారికి ప్రత్యామ్నాయం చూపకుండా షాపులను తొలగించడం సరైంది కాదని ఆయన అన్నారు. ఓల్డ్ అశోక్ ఏరియా లోని షాపులను అర్ధరాత్రి కూలగొట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

అర్ధరాత్రి రావడం కులగొట్టడం మేము కాదంటే మేము కాదు అని తప్పించుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. అభివృద్ధి పేరుతో చిరు వ్యాపారులకు చెందిన షాపులను ఇతరులకు అక్రమంగా కట్టబెట్టెందుకె సింగరేణి తో గాని, మున్సిపల్ తో సంబంధం లేకుండా అర్ధరాత్రి షాపులను ప్రైవేటు వ్యక్తులు కూలగొట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. చిరు వ్యాపారులకు చెందిన షాపులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, వారికి భవిష్యత్తులో అదే స్థలంలో షాపులు కెటాయిస్తామని వ్రాత పూర్వకంగా ఎలాంటి భరోసా ఇవ్వకుండా, కులగొట్టేవాటికి నష్టపరిహారం ఇవ్వకుండా ప్రభుత్వానికి సంబంధం లేని వ్యక్తులు కూలగొట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇంత అన్యాయం జరిగినా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోరా అని ఆయన ప్రశ్నించారు. ఇది దుర్మార్గమైన చర్య అని ఆయన ప్రభుత్వం పై మండి పడ్డారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రామగుండం అభివృద్ధి పేరుతో ఏక పక్షంగా నిర్ణయాలు తీసుకోకుండా అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం చేసేందకు పట్టణ నగర పౌరులతో, మేధావులతో సమావేశం ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. లేదంటే బాధితుల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు.

## డాక్టరేట్ పొందిన కొట్టె సతీష్‌కు బాల్య మిత్రులు ఆత్మీయ సన్మానం

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చి - 26 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన కొట్టె మధు-విజయ దంపతుల కుమారుడు కొట్టె సతీష్ ఎంతో ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో ఎంబీఏ ఫైనాన్స్ సెక్టార్ లో పి.హెచ్.డి. పూర్తి చేసి డాక్టరేట్ పట్టా పొందారు. ఈ నేపథ్యంలోడాక్టర్ కొట్టె సతీష్ బాల్య మిత్రులు మంగళవారం సతీష్ నివాసానికి వెళ్లి హర్షం వ్యక్తం చేసి, అభినందించి, ఆత్మీయంగా సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ మిత్రులు మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టానికి సరైన గుర్తింపు తీసుకురావడం హర్షణీయమని,బాల్యం నుండే కష్టపడి చదువుతూ ఫైనాన్స్ సెక్టార్లో పి.హెచ్.డి.పూర్తి చేసి,అందరికీ ఆదర్శంగా డాక్టర్ సతీష్ నిలిచారని కొనియాడి,ఉన్నత స్థాయి ఉద్యోగం సాధించి, అంచెలంచెలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్ బాల్య మిత్రులు పిట్టల వెంకటేష్,కనపర్తి రాజశేఖర్, తౌటు గణేష్,సామ ప్రశాంత్, దేవరకొండ నరేష్,మాకుల నవీన్,సుంకరనేని వంశీకృష్ణ, మామిండ్ల పరుశురాములు, దువ్వ మహేష్,పుప్పాల మోహన్,తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సీతారామ సేవా సమితి ఆధ్వర్యంలో భద్రాచల సీతారామ కళ్యాణం కోసం తలంబ్రాలు



**జ్యోతి నగర్ మార్చ్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** భద్రాచలం శ్రీ సీతారాములవారి కళ్యాణం కోసం శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు తలంబ్రాలు ఒలిచారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి శాలపల్లి మేడిపల్లి మంచిర్యాల నస్పూర్ శ్రీ సీతారామ భక్తులు శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు గోలివాడ చంద్రకళ మేడీ సుభద్ర రామ స్వరూప సరితలక్ష్మీ కంపెల ఉమాదేవి ఆరెందల లక్ష్మి బాయి గుమ్ముల కీర్తీ మేడగోనీ స్వప్న కంది సుజాత శైలజ రమాదేవి వారి వారి సభ్యుల తో యాబై పాకెట్స్ ఒలిచి భద్రాచలం పంపించారు. కోటి గోటీ తలంబ్రాలు ఒలిచి భాగ్యం కలిగించిన రామదాసు తిరుపతి తిరుపతమ్మ దంపతులకు వారంతా కృతజ్ఞతలు తెలిపారు.




# రామయ్య గుడి లెక్కలు చెప్పే జ్ఞానాన్ని ప్రసాదించయ్య..

**- విరాళాల లెక్కలు చెప్పాలని ప్లకార్డులతో గ్రామస్తుల రాస్తారోకో...**
**- లెక్కలు అప్పజెప్పకపోవడం వెనుక ఆంతర్యం ఏంటి...?**



**మహబూబాబాద్/కేసముద్రం/మార్చి26/అక్షరం న్యూస్:** కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో నిర్మించిన శ్రీ సీతారాముల ఆలయ నిర్మాణానికి సంబంధించిన లెక్కలను గ్రామ ప్రజలకు చెప్పాలని గ్రామస్తుల ఆధ్వర్యంలో రామాలయం ఎదురుగా మంగళవారం నాడు నిరసనకు దిగారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ఉప్పరపల్లి గ్రామంలో శ్రీ సీతారాముల ఆలయం నిర్మించాలని గత నాలుగు సంవత్సరాల క్రితం కొంతమంది వ్యక్తులతో రామాలయ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.ఈ క్రమంలోనే గ్రామస్తుల,వివిధ దాతల సహకారంతో భారీగా విరాళాలను సేకరించి రామాలయాన్ని నిర్మించామని తెలిపారు.అట్టి రామాలయాన్ని కనీ విని ఎరుగని రీతిలో నిర్మించి బ్రహ్మాండంగా ప్రారంభించామని తెలిపారు.కానీ రామాలయ ప్రారంభం నాటినుండి నేటి వరకు సేకరించిన విరాళాల వివరాలు,రామాలయ నిర్మాణానికి పెట్టిన ఖర్చుల వివరాలను రామాలయ కమిటీ బాధ్యులు తెలపకపోవడం బాధాకరమన్నారు. రామాలయ నిర్మాణానికి సంబంధించిన ఖర్చులను కమిటీ బాధ్యులు ఎందుకు బహిర్గతం చేయడం లేదని దాని వెనుక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. విరాళాలకు సంబంధించిన దాతల పేర్లు కొంత మందివి మాత్రమే రామాలయంలోని శిలాఫలకాలలో ముద్రించారని మిగతా దాతల పేర్లను ఎందుకు శిలాఫలకాల పై పెట్టలేదని నిలదీశారు.కమిటీ బాధ్యులు లెక్కలు తెలుపకపోతే అనేక అనుమానాలు రేకెక్కుతాయని తెలిపారు.లెక్కలను ప్రజలకు బహిర్గతం చేయడం వలన రామాలయ నిర్మాణానికి సంబంధించిన లావాదేవీలు ప్రతి ఒక్కరికి తెలుస్తాయని తెలిపారు.నిధులు మిగిలి ఉంటే రామాలయ అభివృద్ధికి ఖర్చు పెడదామని తెలిపారు. ఇప్పటికైనా కమిటీ బాధ్యులు ఆలస్యం చేయకుండా ప్రజలకు రామాలయ నిర్మాణానికి సంబంధించిన లెక్కలను అప్పజెప్పాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అడప రమేష్,పలుస వెంకన్న,వెంకట రెడ్డి,తండ రాములు,తండ ప్రశాంత్,చెరణ్,సుమన్,యశ్వంత్ పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ఇసుక రవాణా జరగాలి



**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- ఇసుక రవాణా వాహనాల తనిఖీ విస్తృతం చేయాలి**
**- ఇసుక రవాణాపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి- 26 అక్షరం న్యూస్:** జిల్లాలో ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మాత్రమే ఇసుక రవాణా జరిగే విధంగా అధికారులు పకడ్బందీ పర్యవేక్షణ ఉంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇసుక రవాణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి పెద్దపెల్లి జిల్లాలో మొత్తం 26 సాండ్ రీచ్ లు ఉన్నాయని, వాటిలో ప్రస్తుతం 18 రీచ్ లు ఆక్టివ్ గా ఉన్నాయని, స్థానిక అవసరాలకు, ప్రభుత్వ పనులకు ఇసుక కేటాయింపు చేసిన తర్వాత మిగిలిన ఇసుక రీచ్ లను టిఎస్ఎండిసి కేటాయించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణ నియంత్రణ కోసం త్వరలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని , అక్రమ ఇసుక రవాణాపై ఎవరు ఫిర్యాదు అందించిన వెంటనే క్షేత్రస్థాయిలో సదరు సమస్య పరిష్కరించే విధంగా వ్యవస్థ రూపొందిస్తామని, దీనికి అన్ని శాఖల అధికారులు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో సాయంత్రం 6 గంటలు దాటిన తర్వాత ఎటువంటి ఇసుక రవాణాకు అనుమతి లేదని, 6 గంటల తరువాత అక్రమ ఇసుక రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. స్థానిక అవసరాలకు అవసరమైన మేర ఇసుకను గ్రామస్తులు తీసుకొనేందుకు పంచాయతీ కార్యదర్శి అనుమతిస్తారని, 3 క్యూబిక్ మీటర్ల మేర ఇసుక పట్టే వాహనంలో మాత్రమే స్థానిక అవసరాలకు ఇసుక తరలింపు వినియోగించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో జరిగే ప్రభుత్వ నిర్మాణాలకు అవసరమైన ఇసుకను రెవెన్యూ డివిజన్ అధికారి, తహసిల్దారులు పర్యవేక్షణలో తరలించాలని అన్నారు.

టీఎస్ ఎండిసి కేటాయించిన ఇసుక రీచ్ ల నుంచి నిబంధనల ప్రకారం మాత్రమే ఇసుక తరలింపు జరిగే విధంగా పక్కా పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ అన్నారు. ఇసుక రీచ్ ల వద్ద ఎన్ని మీటర్ల మీద ఇసుక తవ్వుతున్నారు పరిశీలించాలని, అనుమతించిన దానికంటే అధికంగా తవ్వడం వల్ల బోరు బావులు ఎండిపోయే ప్రమాదం ఉందని, చెక్ డ్యామ్ లకు 500 మీటర్ల సమీపంలో ఇసుక తరలింపు లేకుండా చూడాలని అన్నారు.

ఇసుక వాహనాలు నిబంధన మేరకు మాత్రమే లోడ్ తరలించాలని, నిబంధనలు పాటించని వాహనాలను వెంటనే సీజ్ చేసి, సంబంధిత డ్రైవర్ లైసెన్స్ రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి జిల్లాలో ఇసుక వాహనాలు రవాణా జరిగే ఐదు, ఆరు ముఖ్యమైన ప్రాంతాలను గుర్తించి అక్కడ పకడ్బందీగా మరింత ఎక్కువగా పర్యవేక్షణ ఉండే విధంగా ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు వివిధ సమయాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు పాటించని వాహనాలు, బ్లాక్ లిస్ట్ చేసిన వాహనాలలో ఇసుక తరలింపు వంటి వాటిని పరిశీలించి కట్టడి చేయాలనీ జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ బి.గంగయ్య,డిపిఓ. ఆశాలత, మైనింగ్ కార్యాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఆర్.జి-1 ఏరియాలో లక్ష్య సాధనకు ముందుగానే వార్షిక ఉత్పత్తి ఉత్పాదకతా సాధించిన సందర్భంగా

# ఉద్యోగులను అభినందించిన జీఎం చింతల శ్రీనివాస్



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ మార్చ్ 26/ అక్షరం న్యూస్:** మంగళవారం ఆర్జీ-1 జియం కార్యలయం నందు ఆర్జీ-1 లోని అన్ని విభాగాల అధికారులతో జియం చింతల శ్రీనివాస్ సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్.జి-1 ఏరియాలో లక్ష్య సాధనకు ముందుగానే వార్షిక ఉత్పత్తి ఉత్పాదకతా సాధించిన సందర్భంగా అన్ని విభాగాల అధికారులను ఉద్యోగులను యూనియన్ నాయకులు, సూపర్వైజర్ కాంట్రాక్టు ఉద్యోగులను అభినందించారు. ఈ సందర్భముగా జియం మాట్లడుతూ 2023-24 వార్షిక ఉత్పత్తి ఉత్పాదకతా లక్ష్యా సాధనలో తేది. 25.03.2024 నాటికీ 42,99,740 లక్షల టన్నులకు గాను 43,97,668 లక్షల టన్నులు వచ్చినదని 102 శాతంతో ఉన్నదని మరో 6 రోజులు ముందుగానే సాదించడము జరిగినదని తెలిపారు. ఇదే స్పూర్తితో వచ్చే ఆర్థిక సంవత్సరం కూడా ప్రణాళికలు సిద్ధం చేసి నిర్థేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని, ఉత్పత్తి పెంపునకు తీసుకోవలసిన ప్రణాళికల, ఓవర్ బర్డెన్ తరలింపు గురించి చర్చించారు. గనులలో తీసుకోవాల్సిన రక్షణ చర్యల గురించి దిశానిర్దేశం చేశారు. నెలవారి సాధించాల్సిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాల గురించి విది విధానాలను అధికారులకు వివరించారు. బొగ్గ రవాణా సమయం లో తీసుకోవలసిన క్వాలిటీ రక్షణ చర్యలను వివరించారు. జీడికే ఓసీ 5 నుండి బొగ్గ రవాణాలో అత్యదికముగా ఉత్పత్తి ఉత్పాదకతా లక్ష్యా సాధనలో ముందు వరసలో ఉన్న అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జీఎం రామ్ మోహన్, ఎజియం ఇంజనీరింగ్ రామ్మూర్తి, ఏజంట్ లు బాణోతు సైదులు, చిలక శ్రీనివాస్, జీడికే ఓసీ 5 పిఓ కె. చంద్ర శేఖర్, ఏజీఎం ఐ.ఈ.డి ఆంజనేయులు, ఎజియం పర్సనల్ లక్ష్మీనారాయణ, ఫైనాన్స్ డిజియం ధనలక్ష్మి భాయి, శివనారాయణ, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ఎన్.వి రావు, మేనేజర్స్ అనిల్ గబాలే, రమేశ్ కుమార్, రామస్వామి, నెహ్రూ, తిరుపతి, ఎస్ ఈ (ఈ %డ% ఏం) దాసరి శ్రీనివాస్, వీరారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- మొదటి దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -26 అక్షరం న్యూస్:** జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధి క్రింద పెద్దపెల్లి జిల్లాలో పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలు, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 260 పోలింగ్ కేంద్రాలు, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 160 పోలింగ్ కేంద్రాలు, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ధర్మారంకు సంబంధించి 53 పోలింగ్ కేంద్రాలు మొత్తం 763 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని , వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఓపిఓ లను కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు ప్రకారం 20 శాతం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 916 మంది ప్రిసైడింగ్ అధికారులు, 916 మంది సహాయక ప్రిసైడింగ్ అధికారులు, 1832 మంది ఓపిఓలకు సంబంధించి పారదర్శకంగా ఎన్.ఐ.సి హైదరాబాద్ రూపోందించిన సాఫ్ట్ వేర్ వినియోగిస్తూ ఆన్ లైన్ మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు.

ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీఓ బి.గంగయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, ఈ.డి.ఎం. కవిత, ఏ.ఎస్.ఓ.అజీమ్, నెట్వర్కింగ్ ఇంజనీరింగ్ రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ వారి ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా కళాశాలలో వర్క్ షాపు ప్రారంభం




**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 26 అక్షరం న్యూస్:** ప్రోగ్రామింగ్ ఎసెన్షియల్ ఇన్ పైతాన్ మరియు జాంగో అను అంశంపై మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజుల వర్క్ షాపును ప్రారంభించారు. టాస్క్ యొక్క రిసోర్స్ పర్సన్ రత్నప్రియ గారు మాట్లాడుతూ కళాశాలలో అత్యాధునికమైన లాబరేటరీ సౌకర్యాలు కల్పించబడ్డాయని కొనియాడారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ గారు మాట్లాడుతూ తమ కళాశాలలో మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునికమైన ల్యాబొరేటరీలు ఏర్పాటు చేసామని తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ ఏ. నవత గారు మాట్లాడుతూ విద్యార్థులు దీర్ఘకాల వృద్ధికి ఇటువంటి వర్కు షాపులు ఎంతగానో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శ్రీనివాస్ గారు మాట్లాడుతూ తమ విద్యార్థులు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తమ యొక్క నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవడంలో భాగంగా ఇటువంటి వర్క్ షాపులుఎంతగానోఉపయోగపడతాయని తెలియజేశారు. ఇందులో భాగంగా అకౌంట్స్ ఆఫీసర్ పి. పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం పెంచిన టెట్ ఫీజు వెంటనే తగ్గించాలి

**- బండి రాజశేఖర్ ఏబీవీపీ జిల్లా కన్వీనర్**



**పెద్దపల్లి టౌన్ మార్చి 26 అక్షరం న్యూస్:** తెలంగాణలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ టెట్ - 2024 కి సంబంధించిన ఫీజులను పెంచడం పేద నిరుద్యోగ అభ్యర్థులకు అన్యాయం చేయడమే అని ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన టెట్ నోటిఫికేషన్ ఈనెల 27 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమవుతుందని అయితే ఈసారి అప్లికేషన్ ఫీజులు భారీగా పెంచడంతో నిరుద్యోగుల పైన ఫీజుభారం మోపడమే అవుతుందని మండిపడ్డారు టెట్ పరీక్ష ఫీజు 2021లో 200, 2022 లో 300,2023 గతేడాది 2 పేపర్లకు కలిపి రూ.400 ఫీజు నిర్ణయించారు ఈ నోటిఫికేషన్ లో ఒక పేపరకు దరఖాస్తు చేసుకంటే రూ.వెయ్యి. రెండు పేపర్లకు రూ.2వేలు చెల్లించాల్సి వస్తుంది ఒకేసారి ఫీజు పెంచడం కారణంగా అభ్యర్థులు అనేక రకాలుగా ఆర్థిక సమస్యలతో ఇబ్బందికి గురవుతారని ప్రభుత్వం నిరుద్యోగుల పైన అప్లికేషన్ల పేరుతో వసూలు చేసేటటువంటి వైఖరి సరికాదని అన్నారు ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చినటువంటి హామీలు అమలుకు నోచుకోవు అనడానికి నిదర్శనం ఇదేనని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పోటీ పరీక్షలకు ఎలాంటి అప్లికేషన్ ఫీజులు వసూలు చేయమని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ నేడు అప్లికేషన్ల ఫీజు పేరుతో భారీగా వసూలు చేయడం నిరుద్యోగ యువతకు అన్యాయం చేయడమే అని అన్నారు.

**ప్రజా ప్రభుత్వమంటే ఇదేనా...**

ప్రజా ప్రభుత్వమంటే ఫీజుల పెంచడం నిరుద్యోగులపై భారం మోపడమేనా ఫీజులను 150నుండి300శాతం పెంచడమేనా అని అన్నారు టెట్ ఫీజుల పెంపుపై ప్రభుత్వం పునరాలోచించాలని పెంచిన ఫీజులను తగ్గించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అన్నారు లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం ఈ ఉద్యమంలో నిరుద్యోగుల ఆగ్రహానికి గురికాక తప్పదు అని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## స్వేచ్ఛ వాతావరణం లో ఓటు హక్కు వినియోగించుకోవాలి

**-శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ ఏర్పాటు**
**- ఏసిపి గజ్జి కృష్ణ**



**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 26 అక్షరం న్యూస్:** స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ సూచించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ సి పి గజ్జి కృష్ణ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రానికి భారీ ఎత్తున పారా మిలటరీ ఫోర్స్ రావడం జరిగిందన్నారు. ప్రజలకు మానసిక స్థైర్యాన్ని, ధైర్యాన్ని, నమ్మకాన్ని కల్పించడం కోసం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో భయాలకు లోను కాకూడదని, మీ వెనుక మేము ఉన్నామని, మీకోసం ఏం చేయడానికైనా సిద్ధంగా ఉన్నామని, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ ఆర్ కృష్ణ, ఎస్సై లక్ష్మణ్ రావు, సెంట్రల్ ఆర్మ్ డ్ పోలీస్ ఫోర్స్, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఫిట్ కమిటీ పరిచయ కార్యక్రమం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 26 అక్షరం న్యూస్:** ఐ ఎన్ టి యు సి ఆర్జీ-3 ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఓసిపి 2 లో నూతనంగా ఎన్నికైన పిట్ కమిటీ ని అధికారులకు పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసి అధికారులకు నూతన ఫిట్ సెక్రటరీ కే.ఎన్. చారీ,రామిండ్ల మనోహర్ ను నూతన ఫిట్ కమిటీ ని ప్రాజెక్ట్ ఆఫీసర్ కుర్మా రాజేందర్ కు ,ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు ఓసిపి2 మేనేజర్ రామ రావు ,సేఫ్టీ అధికారి అసిఫ్ లకు పరిచయం చేయడం జరిగింది. అంతరం కోట రవీందర్ మాట్లాడుతూ ఓసిపి2 ఫిట్ కమిటీ ఎల్లప్పుడూ కార్మికులకు అన్ని విధాలుగా సహాయం చేస్తూ కార్మికులకు అన్ని విధాలుగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చాలని మీ కొత్త కమిటీకి అధికారులు సహకరించాలని ఆయన అన్నారు. అనంతరం ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజేందర్ మాట్లాడుతూ మీరు కార్మికులకు అధికారులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ మన మైన్ నుఅన్ని విధాలుగా ముందుకు తీసుకువెళ్లాలని కొత్త కమిటీని అభినందించారు.ఈ కార్యక్రమం లో బ్రాంచ్ సెక్రటరీలు సత్రం సమ్మయ్య, సందల కుమారస్వామి, ఫిట్ సెక్రటరీలు కే ఎన్. చారీ, రామిండ్ల మనోహర్ ,బుద్ధ సదానందము,ఎలంకి రామారావు,మండల రమేష్, ఒడేటి చంద్రశేఖర్, దుండె రాజేందర్, బత్తుల రమేష్, వెంకటేశ్వర్లు,ఉయ్యాల కుమారస్వామి, రాళ్ల బండి రవీందర్, మద్ది రాజకుమార్, నరేష్, కనకయ్య, నికేష్ రెడ్డి, పోరనెలతిరుపతిరెడ్డి, బండ సమ్మయ్య, అబ్దుల్ ఖాసిం, చందన, శాంతి ప్రియ, తదితరులు ముఖ్యులు పాల్గొన్నారు.

## టెట్ ఫీజును వెంటనే తగ్గించాలి

- రూ 200 నుండి రూ.వెయ్యికి పెంచడం అన్యాయం
- సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్



**జ్యోతి నగర్ మార్చి 26: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) ఫీజును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని సమతా సైనిక దళ్ మార్షల్ దుర్గం నగేష్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్స్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేట్ ఫీజు.2 వందల నుండి రూ.వెయ్యికి పెంచడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఈనెల 27 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమవుతుందని, అయితే ఈసారి అప్లికేషన్ ఫీజులు భారీగా పెంచడంతో నిరుద్యోగుల పైన ఫీజుభారం మోపారని ఆవేదన వ్యక్తం చేశారు. టెట్ పరీక్ష ఫీజు 2021లో రూ.200, 2022లో రు.300, గతేడాది 2 పేపర్లకు కలిపి రూ.400 ఫీజు ఉండేదని, ఈ నోటిఫికేషన్ లో ఒక పేపరకు దరఖాస్తు చేసుకంటే రూ.వెయ్యి, రెండు పేపర్లకు రూ.2వేలు చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. ఒకేసారి ఫీజు పెంచడం కారణంగా అభ్యర్థులు అనేక రకాలుగా ఆర్థిక సమస్యలతో ఇబ్బందికి గురవుతారని, ప్రభుత్వం నిరుద్యోగుల పైన అప్లికేషన్ల పేరుతో వసూలు చేసేటటువంటి వైఖరి సరికాదన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో పోటీ పరీక్షలకు ఎలాంటి అప్లికేషన్ ఫీజులు వసూలు చేయమని హామీ ఇచ్చి, నేడు అప్లికేషన్ల ఫీజు పేరుతో భారీగా వసూలు చేయడం నిరుద్యోగ యువతకు అన్యాయం చేయడమే అని అన్నారు. వెంటనే టెట్ అప్లికేషన్ ఫీజు తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## బిజెపి ప్రభ బండ్లను ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



**వరంగల్ జిల్లా /నర్సంపేట డివిజన్ / మార్చి 26 అక్షరం న్యూస్:** భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ నాయకులు డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డిఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభ బండ్లను ప్రారంభించిన వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలోలి భాగంగా.. నియోజకవర్గ ప్రజలకు లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు ఉండాలని నర్సంపేట నియోజకవర్గ నాయకులు డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఏర్పాటు చేసిన ప్రభ బండ్లను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు కంబంపాటి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో - కన్వీనర్. కట్ల రాంచంద్రా రెడ్డి, పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు, పట్టణ కౌన్సిలర్స్, మండల అధ్యక్షులు ఆబోతు రాజు, గంగిడి మహేందర్ రెడ్డి, బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, నేదురు రాజేందర్, సొంటిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, సంగెపు శంకర్, మండల ఇంచార్జ్ లు,బీజేవైఎం అధ్యక్షులు, మహిళా మోర్చా,నియోజకవర్గ నాయకులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు,వివిధ మోర్చాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్నేహితుడికి ఆర్థిక సహాయం అందజేత...



**మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 26/అక్షరం న్యూస్:** వారంతా చిన్ననాటి స్నేహితులు కలిసిమెలిసి ఆటలాడుకుంటూ చదువుకున్నారు. పెరిగి పెద్దయి ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో బాధపడుతున్నాడని విషయం తెలిసి చలించిపోయారు. ఎలాగైనా స్నేహితుడికి అండగా నిలవాలని సంకల్పించి ఒక బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు తలా కొంత నగదును సేకరించిన మొత్తాన్ని మిత్రుడికి అందజేశారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే కేసముద్రం మండలం ధన్నసరి గ్రామానికి చెందిన కొండా నాగయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. తోటి మిత్రులతో కలిసి 2002-03 పదో తరగతి చదువుకున్నాడు. తన స్నేహితుడికి సాయం చేయాలనే సంకల్పంతో రూ.20,000 వేలును సేకరించారు. ఆ నగదును మంగళవారం తమ స్నేహితుడు నాగయ్యకు అందజేశారు. అధైర్యపడవద్దని అండగా ఉంటామని తమ స్నేహితుడికి ఈ సందర్భంగా మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో నద్దునూరి అశోక్ స్టాలిన్,మిట్టగడుపుల మహేందర్,చిట్ల సంపత్,భూక్య వాల్య,కొడారి నాగేంద్ర బాబు,భూక్య బాలు,కదారి రమేష్ తదితరులు పాల్గొన్నారు...

## టెట్ ఫీజు పెంపు దారుణం

- బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్



**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 26 (అక్షరం న్యూస్):** నిరుద్యోగుల నుంచి రూపాయి ఫీజు తీసుకోకుండా దరఖాస్తులు స్వీకరిస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచి అధికారంలోకి వచ్చాక ఫీజుల పేరుతో వారి నడ్డి విరుస్తూ టెట్ ఫీజు పెంచడం దారుణమని బిజెపి భీమదేవరపల్లి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం ఒక్క డీఎస్సీ కూడా వేయకుండా తాత్సారం చేసింది. ఎలక్షన్లకు ముందు గత ప్రభుత్వం నోటిఫికేషన్ వేసిన ముందుకు రాలేదు. ప్రజా ప్రభుత్వం పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయ ఖాళీలను పెంచి డీఎస్సీ ని వేసింది. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరూ పోటీపడేలా టెట్ నోటిఫికేషన్ కూడా వేయడం పట్ల నిరుద్యోగులులో మళ్లీ ఆశలు చిగురించాయి. కానీ టెట్ దరఖాస్తు ఫీజు రూ .1000 ఉండడంతో నిరుద్యోగులపై మరింత ఆర్థిక భారం పడుతుందని, టెట్, డిఎస్సీ దరఖాస్తు ఫీజులను తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీని నిలబెట్టుకొని తక్షణమే రూపాయి ఫీజు లేకుండా దరఖాస్తులను స్వీకరించాలని కోరారు.


## బీజేపీ నాయకులను సన్మానాలు చేసిన ప్రసన్నజిత్ కాలే



**మద్నూర్ /మార్చ్ 26 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు తుకారం తెప్పవార్, జిల్లా కార్యదర్శి గా ఎన్నికైన బీజేపీ సీనియర్ నాయకుడు అరుణ్ పటేల్ (మొఘ ) వారికి రాష్ట్ర కార్యదర్శి ప్రసన్నజిత్ కాలే శాలువా, పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రసన్నజిత్ కాలే మాట్లాడుతూ బీజేపీ పార్టీ జహిరాబాద్ పార్లమెంట్ సిటు బిబి పటేల్ భారీ మెజారిటీతో గెలువడం జరుగుతుందని తెలిపారు. బిబి పటేల్ తన 10 సంవత్సరాల కాలంలో కోట్ల రూపాయలు మంజూరు చేసి బిటి రోడ్ల వ్యవస్థ ఏర్పర్చి ప్రజలకు రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. జుక్కల్ నియోజకవర్గం కొరకు ఇక్కడి గ్రామాల రోడ్డు సౌకర్యాలు కల్పించి ప్రజలకు రవాణా సౌకర్యాలు కల్పించడం జరిగింది. రాబోయే జహిరాబాద్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థి బిబి పాటిల్ విజయం సాధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

# పురాతనమైన విగ్రహాలను రక్షించి ధర్మాన్ని కాపాడాలి







- మండల ప్రజలు

**ఓదెల/ పెద్దపల్లి మార్చి 26 /(అక్షరం న్యూస్):** ఓదెల మండల కేంద్రంలో ఉన్న పెద్ద కొమిర ఓదెల గుట్ట లకు వెలసిన దేవాలయాలను రక్షించాలని అదేవిధంగా పురావస్తు శాఖ దీనిపై అధ్యయనం చేసి చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు కొమిర గుట్టకు ఉత్తరం వైపుకు కింది భాగంలో చిన్నయ్య పెద్దయ్య స్వాములవారు వెలిచారు గత పురాతన నుంచి ఈ మండల గ్రామాలకు కరువు కాటకాలు నీటి ఎద్దడి పంటలు పండక పోవడం గ్రామాలకు ఏదన్న కీడు జరిగిన మండల లో ఉన్న గ్రామాల ప్రజలంతా ఈ చిన్నయ్య పెద్దయ్య దగ్గరికి వచ్చి స్వామివారికి నీళ్లతో అభిషేకాలు చేసి మొక్కులు చెల్లించుకుంటే ఎక్కడి సమస్యలు అక్కడ పోతాయని ఈ మండల ప్రజల అపారమైన నమ్మకం ఈ తరుణంలో చిన్నయ్య పెద్దయ్య దర్శనం కోసం భారీ ఎత్తున ప్రజలు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు అదే వీరి అపారమైన నమ్మకం అదేవిధంగా. ఈ గుట్టకు పై భాగంలో ఒక దోనలో నంది విగ్రహం ప్రతిష్టించారు దాన్ని కొంతమంది దుండగులు విరగొట్టడం కూడా జరిగింది చిన్నయ్య పెద్దయ్య కాడికి వచ్చిన భక్తులు నందిని కోనేరును రాములవారి పాదాలను దర్శించుకుంటారు అదేవిధంగా శ్రీరాముల వారు అయోధ్య నుండి రామగిరి కిల గుట్టపై నుండి ఇల్లంతకుంట కు ఈ దారిన వెలుతూ ఈ గుంట పై పాదం మోపాడు అని అది ఇప్పటికీ శ్రీరాముల వారి పాదం చెక్కుచెదరకుండా గుట్టకు తూర్పు వైపుకు క్రింద భాగంలో శ్రీరాముల వారి పాదాలు ఉన్నాయని దాన్ని చెయ్యి తోటి కొట్టినట్టు అయితే వీణలు మీటిన మధురమైన శబ్దం వస్తుందని గతంలో కొంతమంది దీన్ని శిథిలం చేయడం కోసం ప్రయత్నం చేస్తే వారు అక్కడే రక్తం కక్కుకొని చనిపోయారని ఇక్కడి వారి వాదన ఈ సందర్భంగా ఈ గుట్ట పురాణ వాస్తు శాఖ సందర్శించి చిన్నయ్య పెద్దయ్య దేవాలయాలను అదేవిధంగా కోనేరు అదే విధంగా నంది విగ్రహం అదే విధంగా శ్రీరాముల వారి పాదాలను రక్షించి భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా వాటికి అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎన్నో ఏళ్ల కళ




నెరవేరే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు అదేవిధంగా దీన్ని అభివృద్ధి గనుక చేస్తే మంచి పర్యటక కేంద్రంగా ఉంటుందని అదేవిధంగా తమ కష్టాలను తీర్చే దేవుడికి ఈరోజు గ్రానైట్ కోరి వలన శిథిలమయే పరిస్థితిలో ఏర్పడుతున్నాయని వెంటనే దీనిపై తగిన చర్యలు తీసుకొని వాటిని రక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారు అదేవిధంగా ప్రకృతి సంపద అయిన గుట్టకు వివిధ రకాల వనమూలికల చెట్లు అదే విధంగా వివిధ రకాల పండ్ల మొక్కలు ప్రతి ఒక్క జీవరాశికి ఆధారపడి జీవించే సకల ప్రాణుల గ్రెనేటు వల్ల ఈ గుట్టలపై నివసించే కోతులు అడవి పందులు గ్రామాలపై పడి రైతుల పంటలను విధ్వంసం చేస్తున్నాయి అదే విధంగా కోతులు అయితే గ్రామాలకు చేరి ఇండ్లను ధ్వంసం చేస్తున్నాయి ప్రజలను కంటిమీద కులుకు లేకుండా చేస్తున్న సంగతి తెలిసిందే గ్రెనేట్ రాయి తవ్వకాలతో విధ్వంసం చేయడం ఎంతవరకు సమంజసం అని పచ్చని చెట్లతో మేఘాలను ఆస్వాదించి వర్షాలు పడే ఇలాంటి సంపదను గ్రేనేట్ల పేరుతో విధ్వంసం సృష్టిస్తున్నారని మండలంలో ఏకైక గుట్టలు ఇవి కనుమరుగైతే ఈ మండలానికి వర్షపాతం పూర్తిగా తగ్గే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా విచ్చలవిడిగా నిబంధనలు విరుద్ధంగా పేలుళ్లు జరుపుతున్నారని దాని వలన సమీపంలో ఉన్న రైతులు వ్యవసాయ పనులు చేసుకోవడం భయపడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇదే గుట్ట గ్రానైట్ నడిపించిన ఓ వ్యక్తి ఇప్పటికీ జైలు పాలు అయ్యాడని అదేవిధంగా ఇంకో వ్యక్తి ఏకంగా తన ఆస్తులు కోల్పోయి పూర్తిగా నష్టపోయాడని మరి ఇప్పుడు ఈ వ్యక్తి పరిస్థితి ఎలా ఉంటుందోనని ఇక్కడ ప్రజలు చర్చించుకుంటున్నారు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని సంబంధిత అధికారులు పురాతనమైన దేవుళ్లపై లోతుగా అధ్యయనం చేసి అన్ని సౌకర్యాలు కల్పించి దీన్ని రక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఎన్‌టీపీసీ రామగుండంలో రూరల్ గేమ్స్ మీట్ ప్రారంభం






**జ్యోతి నగర్ మార్చ్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్టిపిసి రామగుండం కార్పొరేట్ సోషల్ రెస్పాసబులిటీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం టౌన్షిప్ లోని మహాత్మా గాంధీ స్టేడియంలో రూరల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించింది. వివిధ మండలాలలోని 20 జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ఈ రూరల్ క్రీడల్లో పాల్గొన్నారు. ఈ పోటీలలో పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ రామగుండం తెలంగాణ ప్రాజెక్టుల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజాన్ పండు ప్రారంభించారు.

అడిషనల్ కలెక్టర్ పెద్దపల్లి (రెవెన్యూ) శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ ఎన్టీపీసీ యాజమాన్యం సహకారంతో పెద్దపల్లి రీజియన్ విద్యార్థులు అన్ని రంగాల్లో ముఖ్యంగా క్రీడల్లో రాణించి దేశం గర్వించేలా పేరు తెచ్చుకోవాలని అన్నారు. రీజియన్‌లోని పాఠశాలలను అభివృద్ధి చేయడంలో ఎన్టిపిసి మేనేజ్‌మెంట్ నిరంతరం సహకరిస్తున్నందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్టిపిసి సిఎస్ఆర్ ఆధ్వర్యంలో 20 పాఠశాలల విద్యార్థులకు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, రన్నింగ్ రేస్, షార్ట్‌పుట్, డిస్కస్ త్రో వంటి క్రీడలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రామగుండం %ఁ% తెలంగాణ) కేదార్ రంజన్ పాండు తన ప్రసంగంలో తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులు క్రీడల పట్ల ఉత్సాహం, ఆసక్తి కనబరిస్తే అన్ని రంగాల్లో విజయం సాధ్యపడుతుందన్నారు. విద్యార్థుల విజయానికి జిల్లా యంత్రాంగం కూడా అండగా ఉంటుందన్నారు.



అలాగే సీఎస్ఆర్‌సీడీ ద్వారా ప్రాంత అభివృద్ధికి విద్య, వైద్య మౌలిక వసతులు, వృత్తి నైపుణ్య శిక్షణ, డ్రైన్లు, రోడ్లు, నీటి పరిశుభ్రత వంటి అనేక కార్యక్రమాల ద్వారా ఎన్‌టీపీసీ కోట్లాది రూపాయలను వెచ్చిస్తోందన్నారు.

స్పోర్ట్స్ మీట్‌లో 20 పాఠశాలల నుంచి 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు సంజీబ్ కుమార్ సాహా, , డాక్టర్ చిన్మయి దాస్, ప్రెసిడెంట్ , అర్పన్ దాస్‌గుప్తా, కే సి సింగ రాయ్, గౌతమ్ కుమార్ హల్దార్,, డా. ఇత్వారీ రామ్ లద్రీ, సామ్యూల్ ప్రశాంత్, , మరియు యూనియన్లు, సంఘాలు, ఎన్ టి పి సి ఎస్ సి ఎస్ టి అసోసియేషన్ నాయకులు రాథోడ్ రాజనర్సయ్య అసోసియేషన్ మరియు ఎంజె నాయుడు శ్రీనివాస్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేత్ర దానం చేయడం పూర్వజన్మ సుకృతం



- సంస్మరణ సభలో తాసిల్దార్

**ఓదెల/ పెద్దపల్లి మార్చి 26 (అక్షరం న్యూస్):** నేత్రదాత వెంకట సాయి సంస్మరణ సభను ఓదెలలోని నేత్రదాత నివాసంలో , సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక తాసిల్దార్ బియాకన్న హాజరయ్యారు ఈ సందర్భంగా తాసిల్దార్ డి యాకన్న మాట్లాడుతూ నిజంగా అవయవ శరీర దానం చేయడం పూర్వజన్మ సుకృతం అని మృతి చెందిన వారి నేత్రాలతో ఎంతోమంది అందులో వెలుగుని చూస్తున్నారని వెలుగును చూస్తున్న అందులకు ప్రతిరోజు నేత్రాలు దానం చేసిన వ్యక్తి దేవుడని అలాంటి అదృష్టం చాలా మందికి దొరకదని నేత్రాలు అవయవ దానం చేయడం ఎంతో అదృష్టమని అన్నారు అదే విధంగా ప్రజలు చైతన్యవంతులై అవయవ శరీర నేత్రదానాలకు ముందుకు రావడం ఎంతో సంతోషకరమని వారి యొక్క అభిరుచులను మళ్లీ వెలుగుచూచే పుణ్యం కలుగుతుందని అన్నారు తాసిల్దార్ బి యాకన్న చేతుల మీదుగా నేత్రదాత కుటుంబ సభ్యులకు జ్ఞాపకం అందజేశారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి రాజేందర్ మాట్లాడుతూ సమాజ హితం కోసం పనిచేస్తున్న సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులను అభినందిస్తూ ఒక వ్యక్తి మృతి చెందిన బాధలో ఉండి కూడా ఇద్దరి అందులకు నేత్రాలు ప్రసాదించేందుకు సహకరించిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు చనిపోయిన తర్వాత మనం తెలియక మన శరీరాన్ని విలువైన నేత్రాలను మట్టిపాలో లేక అగ్గిపాలు చేయడం సరి అయినది కాదని ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై మృతి చెందిన వెంటనే నేత్రాలు గాని అవయవ దానాలు చేయడానికి ముందుకు వస్తే ఎంతోమందికి పునర్జన్మ ప్రసాదించిన వారమైతామని అన్నారు కార్యక్రమంలో నేత్రదాత తల్లిదండ్రులు సరిత రమేష్ పెద్దనాన్న కుమారస్వామి రమ బోడ కుంటి చిన్నస్వామి క్యాతం మల్లేష్ డాక్టర్ వెంకటేశ్వర్లు డాక్టర్ దాసరి రాజన్న అల్లం సతీష్ డి సంతోష్ గౌడ్ తో పాటు సదాశివ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.